సూర్య
www.suryaa.com
మంగళవారం 21 నవంబర్ 2023




కెసిఆర్ పథకాలే మధిరలో

# కమల్‌రాజును గెలిపిస్తాయి

మధిరలో ఓటు అడిగే హక్కు బిఆర్ఎస్ కే ఉంది.

విలేకరుల సమావేశంలో ఎంపీ నామ  బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు



6లో..




# బ్యాలెట్ యూనిట్ల కూర్పు లో జాగ్రత్తలు తీసుకోవాలి

**–జిల్లా ఎన్నికల అధికారి వి.పి గౌతమ్**

ఖమ్మం, (సూర్య బ్యూరో)

బ్యాలెట్ యూనిట్ల కూర్పులో జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి మాస్టర్ శిక్షకులు, సెక్టోరల్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి పాల్గొని, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒకటి కంటే ఎక్కువ బ్యాలెట్ యూనిట్లను ఉపయోగించే నియోజకవర్గ పోలింగ్ సిబ్బందికి అవగాహన కల్పించడానికి అసెంబ్లీ స్థాయి మాస్టర్ శిక్షకులు, సెక్టోరల్ అధికారులకు శిక్షణ ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో మూడు, సత్తుపల్లి నియోజకవర్గంలో రెండు బ్యాలెట్ యూనిట్లు అవసరం ఉన్నాయన్నారు. అభ్యర్థుల సెట్టింగ్, కమీషనింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. కనెక్షన్లు ఎలా ఇవ్వాలో ఒకటికి



రెండుసార్లు హ్యాండ్సన్ శిక్షణ పొంది, పూర్తి అవగాహనకు రావాలన్నారు. ప్రక్రియలో ఏలాంటి పొరపాటు లేకుండా సమర్థవంతంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు కె. శ్రీరామ్, అసెంబ్లీ స్థాయి మాస్టర్ శిక్షకులు, సెక్టోరల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కేసులతో బయపెట్టలేరు...తాత

### -బెయిల్ మంజూరిపై హర్షం వ్యక్తం చేసిన టిడిపి శ్రేణులు...



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**

స్కిల్ స్కాంలో అరెస్ట్ అయిన తెలుగుదేశం పార్టీ జాతియ అధ్యక్షులు,ఆంద్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నార. చంద్రబాబు నాయుడికి సోమవారం హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయటం పట్ల మండలంలోని టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం సంబురాలు చేశారు.అనంతరం మండలాధ్యక్షులు తాత. సుధాకర్ మాట్లాడుతూ..రాజకీయంగా సుదీర్ఘ అనుభవం ఉన్న నార. చంద్రబాబుపై అక్రమ అరెస్ట్ చేసి ఆరాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పై చాసిక ఆనందంపొందుతున్నడని ఆవేదన వ్యక్తం చేసాడు.మచ్చలేని చంద్రబాబుపై నువ్వుపెట్టె అక్రమ కేసులకు ఎవ్వరు బయపడరని,ఆధారాలు లేని కేసును ఉద్దేశ పూర్వకంగా కేసులు పెడితే నిలువదని చట్టం తనపని తాను చేస్తూందని ఎప్పుడైనా న్యాయమె గెలుస్తుందని అన్నారు.

## ఇంటింటి ప్రచారంలో సండ్ర మహాలక్ష్మి



**సత్తుపల్లి,సూర్య మేజర్ న్యూస్**

మున్సిపాలిటీ పరిధిలోని 226వ బూత్ లో సండ్ర సతీమణి మహాలక్ష్మి సోమవారం గడప,గడప కు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఓటర్లను కలుసుకుని అభివృద్ధి పథకాలను వివరిస్తూ కారు గుర్తుపై ఓటువేసి సండ్ర వెంకటవీరయ్యను అత్యదిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.సత్తుపల్లి నియోజకవర్గం లో రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్క దళిత కుటుంబానికి దళితబంధు ఇచ్చే విధంగా ఎమ్మెల్యే సండ్ర కృషి ఉంటుందన్నారు. సండ్ర మీ మనిషని,ఆయనకు పట్టం కట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహేష్ ,టౌన్ ప్రెసిడెంట్ రఫీ, అంకమరాజు, మాధురి మధు, ఖాసిం సాహెబ్, రమేష్, చిన్నం శెట్టి రాజలక్ష్మి, కొనేరి నాని,పసల నరేంద్ర, అమరవరపు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి తుమ్మల ముఖ్య అనుచరుడు



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అనుచరుడు, బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు యర్ర జవహర్ లాల్ సోమవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.జవహర్ లాల్ కు కాంగ్రెస్ ఎం.ఎల్.ఏ అభ్యర్థి డా.మట్టా రాగమయి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.జవహర్ గత కొన్ని రోజుల క్రితమే బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగులమీరా, భాస్కర్, రాము, రజియా, వెంకటేశ్వర్లు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్నది ఇందిరమ్మ రాజ్యమే..

- తెలంగాణని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రుణం తీర్చుకుందాం
- ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా
- గ్రామాల్లో విస్తృతంగా రాందాస్ నాయక్ ప్రచారం







**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్):**

రాష్ట్రంలో రానున్నది ఇందిరమ్మ రాజ్యమేనని, కాంగ్రెస్ పార్టీ గెలుపుతో పూర్వ వైభోగం వస్తుందని మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం వైరా నియోజకవర్గ అభ్యర్థి రాందాస్ నాయక్ ఉదయం గార్లఓడ్డు గ్రామంలోనీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆ గ్రామంలో ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గార్లఓడ్డు గ్రామంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు మహిళలు హారతులు పలికి నుదుటిన వీర తిలకం దిద్ది విజయం వరించాలని ఆశీర్వదించారు.అనంతరం భారీ ర్యాలీతో నూకలంపాడు, జన్నారం, ఏన్కూర్, బి.ఎన్ తండా, రేపల్లెవాడ, నాచారం, మేడేపల్లి, కాలనీ నాచారం, గంగుల నాచారం, బద్రు తండా, రాజులపాలెం గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు మాజీ ఎం ఎల్ సి పోట్ల నాగేశ్వరరావు, మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేయబోతున్న మహాలక్ష్మి చేయూత, రైతు భరోసా, యువ వికాసం, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, తదితరపథకాలను వివరించారు. మళ్లీ ఇందిరమ్మ రాజ్యం రావాలని, అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ను ప్రజలు ఆశీర్వదించాలని వారు విజ్ఞప్తి చేశారు. వైరా కాంగ్రెస్ అభ్యర్థి రాందాసు నాయక్ మాట్లాడుతూ.. వైరా నియోజకవర్గంలో ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపించాలని, తద్వారా అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని నియోజకవర్గాల కంటే ముందుగ వైరా నియోజకవర్గంలోనే 6 గ్యారంటీలను అమలు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు స్వర్ణ నరేందర్, నాయకులు గుత్త వెంకటేశ్వరరావు, వేముల కృష్ణ ప్రసాద్, భూక్య లాలు నాయక్, జాగర్లమూడి రంజిత్, శెట్టిపల్లి నరేష్, పాశం శ్రీనివాస్ రావు, ఉప్పెర్ల ఆనంద్ ప్రసాద్, దళపతి భువనేశ్వర్ రాజు, వక్కంతుల నాగార్జున, తాళ్లూరి అప్పారావు, లచ్చి రామ్ నాయక్, షేక్ గాలిబ్, నరేష్ జాదవ్, శోభన్ నాయక్, శేషగిరిరావు, ఆది నరసింహారావు, మజీద్ ఖాన్,కూరాకుల రమేష్, సయ్యద్ సుభాని, పఠాన్ జీలాని, సయ్యద్ హస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను నెంబర్ వన్‌లో ఉంచాలి సభ్యత్వం పెంచాలి

## - జీఎస్టీ కోఆర్డినేటర్ శ్యాంబాబు




**వైరాసూర్యమేజర్ న్యూస్:ఋ**

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 ఈ ఖమ్మం జిల్లా నల్గొండ జిల్లా సెకండ్ క్యాబినెట్ మీటింగ్ జిల్లా గవర్నర్ శివప్రసాద్ అధ్యక్షతన జరిగింది ముఖ్యఅతిథిగా మల్టిపుల్ చైర్మన్ తీగల మోహన్ రావు సమక్షంలో 8 రీజియన్ల సభ్యత్వ వివరాలను కొత్త సభ్యుల వివరాలను జిఎంటి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు అందించారు జిల్లాలో మొత్తం సభ్యత్వాలు 3959 అని 320 కొత్త సభ్యులు జిల్లాలో ఐదు క్లబ్బులు పదిమంది కొత్త సభ్యులను చేర్పించార ని భద్రాచలం మునగాల నల్లగొండ ఎలైట్ నల్గొండ గెలాక్సీ నలగొండ స్టార్స్ లు కొత్త సభ్యులను చేర్పించారని అన్నారు.ఐదుగురు కొత్త సభ్యులను నల్గొండ ఆదర్శ్ నల్లగొండ డైమండ్ నల్గొండ పాల్వంచ కిన్నెరసాని కొత్త సభ్యులు చేర్పించారని తెలిపారు ఆయా క్లబ్బులకు డయాబెటిక్ కిట్టులను అందించారు 8 రీజియన్లలో రీజియన్ వన్ లో 8 క్లబ్లు ఉన్నాయని 356 మంది సభ్యులు లో మంది సభ్యులు జోన్ వన్ లో 142 మంది జోన్ 2 లో 41 మంది , జోన్ 3 లో 173 మంది సభ్యులు ఉన్నారని అలాగే రీజన్ టు లో ఏడు క్లబ్ లు 271 సభ్యత్వాలు ఉన్నాయని జోన్ వన్ లో 173 జోన్ 2 లో 98 సభ్యులు ఉన్నారని అలాగే రీజియన్-3లో 11 క్లబ్బులు 556 సభ్యులు , జోన్ వన్ లో 207 టూలో 163 జోన్ 3 లో 186 మంది ఉన్నారని తెలిపారు జోన్ ఫోర్ లో 346 సభ్యులు 9 క్లబ్బుల్లో జోన్ 1లో 213 జోన్ 2లో 133, ఉన్నారని తెలిపారు అదే విధంగా జోన్ ఫిఫ్త్ లో 656 మంది సభ్యులు 12 క్లబ్లు ఉన్నాయని జోన్ వన్ లో 369 రెండులో 127 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు జోన్ సిక్స్ లో 762 మంది సభ్యులు 11 క్లబ్బులు ఉన్నాయని , జోన్ వన్ లో 395 మంది జోన్ 2 లో 212 త్రీ లో 155 మంది ఉన్నారని తెలిపారు జోన్ ఏడులో 631 మంది సభ్యులు తొమ్మిది క్లబ్బులు ఉన్నాయని జోన్1లో 168 2లో 361 3లో 102 సభ్యత్వాలు ఉన్నాయని తెలిపారు అదేవిధంగా జోన్ 8లో 361 మంది సభ్యులు 9 క్లబ్బులు ఉన్నాయని జోన్ వన్ లో 113 మంది జోన్ 2 లో 188 మంది జోన్ 3లో 60 మంది ఉన్నారని శ్యాం బాబు పేర్కొన్నారు అదేవిధంగా జిల్లాలో సభ్యత్వాలు పెంచాలని జిల్లా నెంబర్ వన్ స్థానంలో ఉంచాలని క్లబ్ ల రీజన్ చైర్మన్లు జోన్ చైర్మన్ జిల్లాలో ఉన్న క్లబ్బు ప్రెసిడెంట్ కు సూచించారు డిసెంబర్ 31 లోపు అన్ని క్లబ్బులు సభ్యత్వాలు పెంచాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఘాట్ అంబాసిడర్లు డాక్టర్ కాపమురళీకృష్ణ మోతుక్కూరి మురళీధర్ రావు ధారా కృష్ణారావు ఆచవరపు రాఘవరెడ్డి వైస్ డిస్టిక్ గవర్నర్ వన్ యారాల ప్రభాకర్ రెడ్డి జిల్లా సెక్రెటరీ సాతులూరి సత్యనారాయణ రీజియన్ సెక్రెటరీ రామారావు జోన్ చైర్మన్లు రీజియన్ చైర్మన్లు వైస్ డిస్టిక్ గవర్నర్ 2 నంబూరి మధుసూదన్ రావు జిఎంటి కోఆర్డినేటర్లు జి ఎల్ టి కోఆర్డినేటర్ కొండపల్లి రేణుక ధనుంజయ్ డిస్టిక్ మహిళా కోఆర్డినేటర్ ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మీ ఇంటి ఆడపడుచుగా ఆదరించండి

## –పెనుబల్లిలో రాగమయి ఎన్నికల ప్రచారం





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న మహిళ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి పెనుపల్లి మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెనుబల్లి మండలంలోని ఉప్పలచెలక, భవన్నపాలెం, పార్థసారథి పురం, లింగగూడెం, గంగదేవపాడు, చిన్నా తండా, పెనుబల్లి గ్రామాల్లో రోడ్ షో నిర్వహించి ఎన్నికల ప్రచారం చేశారు. ప్రతి గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఘన స్వాగతం పలుకుతూ ఆమె వెంట నడిచారు. పెనుబల్లి పాతబస్తీ రోడ్ షోలో ఆమె మాట్లాడుతూ.. మీ ఇంటి ఆడపడుచుగా భావించి మీ అక్కున చేర్చుకోవాలని కోరారు. మా కుటుంబంగత 60 సంవత్సరాల నుండి ప్రజాసేవకే అంకిత మైందని అన్నారు. మీ అందరి సహకారంతో ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు దగ్గరగా సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని ఎమ్మెల్యే అన్న దర్పం లేకుండా మీతో కలిసిపోయి ప్రజాసేవ చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ఆమె ప్రజలకు వివరించారు. మీ ఇంటి ఆడపడుచుని ఆఖరి చాన్స్ గా మీ ముందుకు వచ్చానని సత్తుపల్లి నియోజకవర్గ చరిత్రలో మొదటిసారిగా మహిళకు ప్రజా సేవ చేసే అవకాశం కాంగ్రెస్ పార్టీ ద్వారా దక్కిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గుర్తు హస్తం గుర్తుపై ఈ పవిత్రమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మట్టా రాగమయి అభ్యర్థించారు. కాంగ్రెస్ నేత ఖమ్మం మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కారు గ్యారెంటీలు పేదవారికి గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు, 500 రూపాయలకు గ్యాస్, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, పెన్షన్ల పెంపు, వ్యవసాయ రైతులకు, కూలీలకు, కౌలు రైతులకు ప్రోత్సాహాలు ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లో చేసిందని తెలిపారు. హస్తం గుర్తుపై ఓటు వేసి మట్టా రాగమయిని గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీకటి రామారావు, సోమరాజు సీతారామారావు, మేకతోట్టి కాంతయ్య, బుక్కా కృష్ణవేణి, బొర్రా కోటేశ్వరరావు, గోగినేని రమేష్, పొట్లపల్లి వెంకటేశ్వర రావు, చీకటి నరసింహారావు, రామిశెట్టి మనోహర్ నాయుడు, వీరబోయిన ప్రకాష్, అనిల్ కుమార్, చిలక బత్తుల చెన్నారావు, బొర్రా బాబు, మల్లెల రాజా, అన్నపరెడ్డి శ్రీను, వేముల కిరణ్, చీపు నరసింహారావు, వంగ వెంకటేశ్వరరావు, మాలోతు రాధాకృష్ణ, పంది వెంకటేశ్వరరావు, జిల్లెల్ల నర్సింహా స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాగమయి వెంటే మేమంతా



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఈ నెల 30న జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిని డా.మట్టా రాగమయి వెంట ఉండి ఆఖండ మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ కార్మికులు. నియోజకవర్గ ఏ.ఐ.టి.యూ.సి అనుబంధ ఆధ్వర్యంలో హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో సోమవారం పట్టణంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కి మా సంపూర్ణ మద్దతు ఉంటుంది అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, సీపీఐ నాయకులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

### –బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఆదరిస్తున్న ప్రజలు
### –వైరా నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓటేయండి
### –కందుల జానకి మాజీ వార్డ్ మెంబర్
### –పేరుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి మౌలాలి





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లినవంబర్20) తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి అభివృద్ధి పొలాలనుతున్నాయని, బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని మాజీ వార్డ్ మెంబర్ కందుల జానకి,గ్రామ శాఖ అధ్యక్షులు ఎమ్ డి మౌలాలి అన్నారు. సింగరేణి మండలం పేరేపల్లి గ్రామ పంచాయతీలో ఆదివారం రాత్రి వైరాబిఆర్ ఎస్ అభ్యర్థి బానోతు మదన్ లాల్ విజయాన్ని కాంక్షిస్తూ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసా రావు ఆదేశాల మేరకు బి ఆర్ఎస్,నాయకులు,మహిళతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బి ఆర్ఎస్ తోటి అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసి అన్ని వర్గాలకు సిఎం కె సి ఆర్ న్యాయం చేస్తున్నారని,ఈ గ్రామంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయని,కాంగ్రెస్ అరవై ఏండ్ల పాలనలో గ్రామం లో ఎక్కడ అభివృద్ధి జరగలేదని,గ్రామంలో ఎక్కడ కూడా రోడ్లు వేసిన దాఖలాలు లేవన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత గ్రామంలో సి సి రోడ్లు వచ్చాయని,ఈ ఘనత మదన్ లాల్ కె దక్కుతుందని,ఈ గ్రామాన్ని అభివృద్ధి చేసిన మదన్ లాల్ కి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కె.ప్రసాద్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేడ వెంకన్న, వార్డ్ మెంబర్ కొప్పుల రామకృష్ణ,అబ్బూరి నరసింహరావు,భైరుమల్ల రాజు,పప్పుల ప్రవీణ్,కాంపాటి చంద్రయ్య,మస్తిన్ నాగేష్, కాపాటి సైదులు, శిరీష, గురు దేవి,బి. విజయ,పద్మ,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు తోళ్ల బుచ్చాలు అనారోగ్యంతో మృతి

### –మృతి దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించిన
### –టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధిలోని మంద్రాజుపల్లి గ్రామంలో అనారోగ్యంతో మరణించిన ప్రభంజనం పదం దినపత్రిక రిపోర్టర్ మండల ప్రెస్ క్లబ్ కార్యదర్శి, ఎం జె ఎఫ్ మండల అధ్యక్షుడు తోళ్ల బుచ్చాలు మరణించాడు అన్న విషయం తెలుసుకున్న టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు. ఆయనతో నివాళులర్పించిన వారిలో పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు,యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని,వజ్జా శ్రీనివాసరావు,వంగవీటి నాగేశ్వరరావు,తాటికొండ కన్నయ్య తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టు తోళ్ల బుచ్చాలు మృతి

### –నివాళులర్పిస్తున్న ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, –టి డబ్ల్యూ జె ఐజేయు జిల్లా సహాయ కార్యదర్శి పోలంపల్లి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని మంద్రాజుపల్లి గ్రామానికి చెందిన నేలకొండపల్లి మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ప్రభంజనపదం రిపోర్టర్,ఎం జె ఎఫ్ మండల అధ్యక్షుడు తోళ్ళ బుచ్చాలు(49) సోమవారం ఉదయం మరణించారు. ఆయన గత కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఖమ్మంలోని కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మరణించారు. ఆయనకు భార్య ఒక కుమారుడు,ఒక కుమార్తె ఉన్నారు. విషయం తెలుసుకున్న టీడబ్ల్యూజె ఐజేయు జిల్లా సహాయ కార్యదర్శి పోలంపల్లి నాగేశ్వరరావు, ఎం జె ఎఫ్ జిల్లా నాయకులు ఎన్.డి.కర్ణ, ఐ న్యూస్ మందుల నాగరాజు, భార్గవ్,నేలకొండపల్లి మండల ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు అత్తులూరి హనుమంతరావు,గౌరవ సలహాదారులు కొల్లి హరీష్ బాబు,అధ్యక్షుడు దేగల వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వర్లు,కోశాధికారి బైరం ప్రసాదరావు,ప్రెస్ క్లబ్ సభ్యులు మేళ్లచెరువు వెంకటేశ్వర్లు,కసరబోయిన వెంకటేశ్వర్లు,ఎల్లుట్ల సైదులు,సట్టు రవితేజ,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి,సివిఆర్ ఉపేందర్,ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఖమ్మం నగరం 50వ డివిజన్‌లో

# ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ

**ఖమ్మం సూర్య బ్యూరో**

ఖమ్మం నగరం 50వ డివిజన్ నందు కార్పొరేటర్ రాపర్తి శరత్ అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం..53వ డివిజన్ డియమ్ కె టవర్స్ ముళ్ళ ప్రసాద్ అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు..ఖమ్మం ఒకప్పుడు ఎలా ఉండేది.. ఖమ్మంలో కనీసం ప్రజలు త్రాగునీరు కూడా సరఫరా చేయలేకపోయారు.నగర ప్రజలు త్రాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పాడిన ఘటనలు, ఇబ్బందులు మరిచిపోయారా..నేను ఎమ్మెల్యే గా అయిన నాడు ఖమ్మం ప్రజల త్రాగునీటి సమయాలు నాకు గుర్తున్నాయి.. అప్పటి వరకు ఎమ్మెల్యే గా ఉన్న ఇప్పటి కాంగ్రెస్ అభ్యర్థి సమస్యకు పరిష్కారం చూపలేకపోయాడు..త్రాగునీటి శాస్వత పరిష్కారం చూపాలి అనుకుని ఖమ్మం లో 4ఓవర్ హెడ్ ట్యాంక్ కు ఉండగా నేను మంత్రి అయ్యాకా వాటి సంఖ్య 24కు పెంచుకున్నాం..కేసీఅర్ ప్రత్యేక చొరవతో మిషన్ భగీరథ పథకం ద్వారా రూ.350 కోట్లతో త్రాగునీటి సమస్య కు శాస్వత పరిష్కారం చూపించిన.ఇంటర్నల్ పైప్ లైన్, ఓవర్ హెడ్ ట్యాంక్ ల నిర్మాణం ద్వారా ప్రతిరోజూ శుద్ధి చేసిన త్రాగు నీరు ఒక్క రూపాయి తో ఇంటింటికీ నల్లా కనెక్షన్లు ఇచ్చినం.25వేల నల్లా కనెక్షన్స్ ఉండగా వాటిని 75వేలకు పెంచి చూపించగలిగినం.ఇప్పుడు ఖమ్మంలో మిలియన్ లీటర్లలో నీటిని అందిస్తున్నాం...మన ప్రభుత్వం వచ్చాక లకారం చెరువు బాగుచేసుకున్నాం.నాగార్జున సాగర్ నుండి పైపు లైను వేసి లకారం చెరువు నింపుకుంటున్నాం.దాని ద్వార మన భూగర్భ జలాలు పెరిగి నీటి కొరత లేకుండా చేసుకున్నాం.మిలియన్ లీటర్ల నీటిని రోజు సప్లై చేస్తున్నాం.. మన భవిష్యత్ తరాలకు మంచి అభివృద్ధిని అందించాలి.తుమ్మల ఆయన వయస్సు అనుభవం మర్చిపోయి పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నాడు. ఆయనకి దూషించడం, అహంకారం, దర్పం, మంత్రి రాగానే ప్రజలకు కాలు మీద కాలు వేసుకొని చెప్పులు చూపిస్తూ మాట్లాడటం తప్ప ప్రజలకు చేసింది ఏమి లేదు.మరి 2014 వరకు ఎమ్మెల్యే గా ఉన్న ఇప్పటి కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల ఎం చేశాడు ప్రజలు, ఎందుకు చేయలేకపోయాడు అన్న విషయం ఆలోచన చేయాలి. సుదీర్ఘ కాలం





తరువాత ఇప్పుడు వచ్చి ఇదంత నేనే చసానని చెప్పుకుంటున్నారు.. కొంచమైనా సిగ్గు ఉండాలి కదా..ఖమ్మం నాది.. ప్రజలు నా కుటుంబ సభ్యులు అనే భావనతో నేను మీ కడుపులో తల పెట్టుకొని మీ బిడ్డగా సేవ చేసుకున్న. మీ ఖమ్మం బిడ్డగా నేను వున్న.ఇప్పటికైన ప్రజలు గమనించి కారు గుర్తు కు ఓటు వేసి నన్ను ఆశీర్వదించ వలసిందిగా కోరుతున్నా. డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, అమరగాని వెంకన్న, బత్తుల మురళీ, పొన్నం వెంకటేశ్వర్లు, రేణుక, కృష్ణయ్య, ఖాసిం, ఝాన్సీ, రాపర్తి అరవింద్ కుమార్, చింతల మల్లికార్జున్, ఎండీ గౌస్, సంతోష్, గోరంట్ల రవి, మారుతి శ్రీనివాస్ రావు, మేదరమెట్ల స్వరూపా రాణి, ముళ్ళ ప్రసాద్, శేషయ్య, కుతుంబాక హనుమయ్య పుసులూరి వెంకయ్య, పూసులురి సత్యనారాయణ, ఈశ్వరా చారి, ఉపేంద్ర చారి, పోట్ల జగన్నాధం, లింగబాయిన సతీష్, కొడిరేక్క ఉమా శంకర్, అబ్బాస్, దిలీప్, గంటా భీమయ్య తదితరులు ఉన్నారు.

# గ్రామాల్లో కందాళకు ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు

## -రిపోర్టర్ తోళ్ళబుచ్చాలు భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న కందాళ
## -ఏం పని చేయలే అంటున్న ఎదవ బొడ్రాయి సెంటర్లో కూర్చుందాం రా
## -సొల్లు రెడ్డి... ఇకనైనా సొల్లు మాటలు మానుకో..., -లేకుంటే ప్రజలే బుద్ధి చెబుతారు
## -బిఆర్ఎస్ పాలేరు అసెంబ్లీ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి హెచ్చరిక





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

పాలేరు నియోజకవర్గంలో ఏం పని చేయలేదంటున్న ఎదవ... నీకు నచ్చిన గ్రామంలో నడిబొడ్డు బొడ్రాయి సెంటర్ వద్ద కూర్చుందాం చర్చిద్దాం రా అంటూ టిఆర్ఎస్ పాలేరు అసెంబ్లీ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పాలేరు అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సవాల్ విసిరారు. సోమవారం మండలంలోని అప్పలనరసింహపురం, కొంగర కట్టుకాచారం, బుద్ధారం, రాయిగూడెం, చెరువుమాదారం గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు పూలమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవహార శైలిపై తీవ్ర విమర్శలు చేశారు. నువ్వు గతంలో ఎంపీగా ఉండి, ఎన్ని నిధుల తెచ్చావో చెప్పు, నేను ఎమ్మెల్యేగా ఉండి ఎన్ని నిధులు తెచ్చానో చూపిస్తా అంటూ విరుచుకుపడ్డారు. సొల్లు రెడ్డి... నీ సొల్లు మాటలు మాట్లాడకు.. నీ ఒళ్ళు దెగ్గర పెట్టుకొని మాట్లాడు బిడ్డ.. నా జనాన్ని కొనడం నీతరం కాదు. నీ తాతల తండ్రుల తరం కూడా కాదు. నువ్వు ఇలాగే సొల్లు మాటలు మాట్లాడితే జనమే నిన్ను చెప్పులతో కొడతారన్నారు. నా జనానికి ఏం కావాలో నాకు తెలుసు, నాకు ఏం కావాలో నా జనానికి తెలుసు నీకు తగిన చెబుతారన్నారు. ప్రభుత్వ పథకాలు తాను వ్యక్తిగతంగా ప్రజలకు అందించిన సేవా కార్యక్రమాలను వివరించారు మండుటెండను సైతం లెక్కచేయకుండా గ్రామానికి విచ్చేసిన నాకు ఘన స్వాగతం పలికిన నా ప్రజలందరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అనంతరం వివిధ పార్టీల నుండి పలు కుటుంబాలను పార్టీలోకి ఆహ్వానించారు. మండలంలోని మండ్రాజుపల్లి గ్రామానికి చెందిన ప్రభంజనపదం రిపోర్టర్ తోళ్ల బుచ్చాలు సోమవారం అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న కందాల ఉపేందర్ రెడ్డి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి ఎన్నబోయిన శ్రీను, జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంతకుమారి, సిడిసి చైర్మన్ నెల్లూరి లీల ప్రసాద్, రైతుబంధు సమన్వయ సమితి మండల కన్వీనర్ శాఖమూరి సతీష్, గండు సతీష్, సొసైటీ చైర్మన్ తన్నీరు సత్యనారాయణ అనగాని నరసింహారావు, నంబూరి సత్యనారాయణ, రాయపూడి నవీన్, శీలం వెంకటలక్ష్మి,వాసు, పతానపు నాగేశ్వరరావు, యాతాకుల భాస్కర్, గొలుసు రవి,బచ్చలకూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మన తెలంగాణ మన పాలేరు

## - ఎరుకుల కులస్థుల పూర్తి మద్దతు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కందాళ కె : ఎరుకుల సంఘం నాయకులు..



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ఎరుకల సంఘం సంపూర్ణ మద్దతు పాలేరు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కందాళ కె ప్రకటిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూతాడి రాములు మాజీ ఎమ్మెల్యే కుర్రా సత్యనారాయణ తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకుడు పాలకుర్తి కృష్ణ ప్రకటించారు. రూరల్ మండలం సాయి గణేష్ నగర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు తమ నిర్ణయం ప్రకటించారు.పాలేరు నియోజకవర్గంలో ప్రతి ఎరుకుల కులస్థుడు మద్దతు బీఆర్ఎస్ కు ప్రకటిస్తున్నట్లు సంఘం నాయకులు వెల్లడించారు.

# వయో వృద్ధులకు,దివ్యంగులకు ఇంటి వద్దే ఓటింగ్...



**కొణిజర్ల సూర్య(మేజర్ న్యూస్)..**

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల నిబంధనలు ప్రకారం వయో వృద్ధులకు,దివ్యంగులకు ఇంటి వద్దనే ఓటింగ్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు.గత ఎన్నికలకు భిన్నంగా ఈ ఏడాది 80 సమత్సరాల పై బడినవారిని,దివ్యంగులను( పి.డబుల్యూ.డి) మొత్తం 65 మందిని గుర్తించారు. చిన్నమునగాల గ్రామంలో బ్యాలెట్ నమోదు చేసుకున్న ఆర్హ్వత కలిగిన వృద్ధులు తమ ఓటును వినియోగించుకున్నారు.ఈ పక్రియ మూడురోజులు కొనసాగును.ఈ కార్యక్రమాల్లో ప్రిసైడింగ్ అధికారులు తహసీల్దార్ తఫజల్ హుస్సేన్, ఎంఎ డీఓ విజయలక్ష్మి,ఎంపిఓ ప్రభాకర్ రెడ్డి,బి ఎల్ ఓ లు ఆల్గొన్నారు.

# బనిగండ్లపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఇంటింటి ప్రచారం



**ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :-**

మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు యన్నం పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో సర్పంచి జంగా పుల్లారెడ్డి, పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి,నాయకులుఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు హస్తం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని, ఎన్నికల మేనిఫెస్టోలోని 6 పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి వెంకట్ రెడ్డి, తల్లపురెడ్డి రామిరెడ్డి, పెద్దమళ్ళ మోహన్ రావు,ఖ%శీ%భం పాటి లక్ష్మణరావు, బొగ్గుల వీరారెడ్డి, కర్నాటి శ్రీనివాస్ రెడ్డి, ఎదురు కృష్ణారెడ్డి, తల్లపురెడ్డి వెంకటరెడ్డి,దండమూడి రవికుమార్, సుంద్రు పురుషోత్తం, వేణు, భాష, మిద్దె వెంకటేశ్వర్లు, రామాల వసంత్, బుంగ పుల్లారావు, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, జాన్, వెంకట్రాంరెడ్డి,జయరాజు, పాల్గొన్నారు

# కారు గుర్తు కే మీ ఓటు

## - వార్డు కౌన్సిలర్ చాంద్ పాషా



**సత్తుపల్లి టౌన్ సూర్యా న్యూస్.**

స్థానిక ఎన్టీఆర్ నగర్ 8వార్డు లో సత్తుపల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య గెలుపు కోసం గడపగడపకు వెళ్లి కాలనీ వాసులను కలిసి కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి సండ్ర వెంకట వీరయ్య ని గెలిపించాలని వార్డు కౌన్సిలర్ చాంద్ పాషా వారి బృందంతో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెన్నీ , శ్రీకాంత్, బాషా, రహంతుల్లా,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# తండ్రి కోసం తనయుల ప్రచారం



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిదిలోని సదాశివునిపాలెంలో సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య తనయులు సండ్ర బార్గవ్,తేజలు సోమవారం ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు.ఈ నెల 30న జరిగే ఎన్నికలలో కారు గుర్తుపై ఓటు వేసి సండ్ర వెంకటవీరయ్యను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ప్రజలను ఓటు అభ్యర్ధించారు.ప్రచారంలో గ్రామ సర్పంచ్ తుంబూరు సరస్వతి దామోదర్ రెడ్డి, కాల్నేని వెంకటేశ్వరరావు, మందపాటి సూరప్రకాష్ రెడ్డి, జంజునూరి శివ కృష్ణ, పర్స కృష్ణ, మామిళ్ళ వెంకటేశ్వరరావు, సాదు సాంబశివరావు, మరీదు శివ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో టాలెంట్ విద్యార్దులు 3వ స్థానం



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

శ్రీ సత్య సాయి సేవా సమితి వారు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో బాల వికాస్ పిల్లలైన స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థి ఎస్ కే సమీరా హిందీ విభాగంలో గ్రేడ్ 2, తృతీయ స్థానం సాధించింది. అదేవిధంగా తాళ్ల ఆశ్రిత జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సత్య సేవా సమితి కన్వీనర్ చీకటి వెంకట రామారావు చేతుల మీదుగా షీల్డ్స్, సర్టిఫికెట్ అందు కుంది.విజయం సాదించిన విద్యార్దులను పాఠశాల కరస్పాండెంట్ పులి.అరుణ, ప్రిన్స్ పాల్ పులి శ్రీనివాసరావు,అధ్యాపక బృందం అభినందించింది.

# అభివృద్ధి చేశా....ఆదరించండి...

**-మధ్యవర్తులు లేని ఎమ్మెల్యేని...!**

**-నా చరిత్ర మీ ముందుంది... నా భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది.**

**-ప్రజా సమస్యలపై పరామర్శలు మొదలుపెట్టిందే నేను**

**-బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర**





**కల్లూరు నవంబర్ 20(సూర్య న్యూస్):**

గత15సంవత్సరాల నుండి ప్రజలు నన్ను కలవాలంటే మధ్యవర్తులు అవసరం లేకుండానే సామాన్య కార్యకర్త నుండి ముఖ్య నాయకులు వరకు ప్రతి ఒక్కరూ నన్ను కలుసుకుంటున్నారని,ఒకప్పుడు ఒక ఎమ్మెల్యే ని కలవాలంటే ముఖ్య నాయకుల ద్వారానో, లేదంటే ఎమ్మెల్యేకి దగ్గరగా ఉండే వ్యక్తుల తోనూ మాట్లాడి మీ సమస్యలు చెప్పుకునే పరిస్థితి. కానీ నేను మీ మధ్యనే ఉంటూ సామాన్య ప్రజలు ఫోన్ చేసి నా మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తున్న ఎమ్మెల్యేనని ప్రజలకు, నాకు మధ్య మధ్యవర్తులు అవసరం లేదని మండలంలోని ప్రచారంలో భాగంగా సత్తుపల్లి బి ఆర్ ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని శాంతినగర్, అంబేద్కర్ నగర్, గోపాలకుంట,గోపాలదేవబోయినపల్లి, వాచ్యానాయక్ తండా, చెన్నూరు, పెద్దకోరుకోండి, చిన్నకోరుకోండి గ్రామాల్లో ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ కార్యకర్తకి ఆపద వచ్చిన, ప్రజలకు కష్టం వచ్చినా విషయం తెలియగానే వెంటనే స్పందించి వారిని పరామర్శించి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నానని అన్నారు. ప్రజలను పరామర్శించడం నాయకులకు అలవాటు చేసిందే నేనునని అన్నారు. ఎన్నికల సమయంలో కొంతమంది నాయకులు వచ్చి ప్రజలను కల్లబొల్లి మాటలతో మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గ్రామాల్లో స్థానిక నాయకత్వానికి, సార్వత్రిక ఎన్నికలకు సంబంధం లేదని గ్రామాల్లో జరిగే వ్యక్తిగత విషయాలను పరిగణలోకి తీసుకోకుండా అభివృద్ధిని చూసి ఓటేయాలని కోరారు. గ్రామంలో





జరిగిన అభివృద్ధి మీ కళ్ళముందే కనబడుతుందని, గత 15 సంవత్సరాలుగా నా చరిత్ర ఏంటో మీకు తెలుసని అన్నారు. నా చరిత్ర మీ ముందు ఉంది. నా భవిష్యత్తు మీ చేతుల్లో ఉందని నా భవిష్యత్తుకు భరోసాగా నేను చేసిన అభివృద్ధిని చూసి ఆదరించాలని అన్నారు.11సార్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు.10సంవత్సరాలలోకేసీఆర్ చేసిన అభివృద్ధి దేశానికే ఆదర్శం అన్నారు. తెలుగుదేశం లో చివరివరకు ఉంది కేవలం నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మారనని నాలుగున్నర సంవత్సరాల కాలంలో 1000 కోట్ల అభివృద్ధిని చేశానని అన్నారు.మీ నాయకుడిగా, మీ కుటుంబ సభ్యుడిగా ఆదరించి నన్ను గెలిపిస్తే సత్తుపల్లి నియోజకవర్గాన్ని కేసీఆర్ సహాయ సహకారాలతో మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. మీ అమూల్యమైన ఓటు ముద్రను కారు గుర్తుపై వేసి రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని, నియోజకవర్గంలో నన్ను గెలిపించాలని ప్రజలను కోరారు. సండ్ర గెలుపు కోసం మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, కొండూరు సుధాకర్ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎంపీపీ బీరవల్లి రఘు, జడ్పీటీసీ కట్టా అజయ్ బాబు, మండల పార్టీ అధ్యక్షుడు పాలేపు రామారావు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ లక్కినేని రఘు, సర్పంచ్ లు ,ఎంపీటీసీ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరితరులు పాల్గొన్నారు.

# బహుజనుల రాజ్యాధికారం కోసం బి.ఎస్పీ ని గెలిపించాలి

**-యువత ఆలోచించి ఓటు వేయాలి**

**-బి.ఎస్పీ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి అయిత గాని శ్రీనివాస్ గౌడ్**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**

బహుజన రాజ్య స్థాపన కు, ఎస్సి ఎస్టీ బి.సి మైనార్టీల అభివృద్ధి కోసం బహుజన్ సమాజ్ పార్టీ ని గెలిపించాలని ఖమ్మం నియోజకవర్గ బి.ఎస్పి అభ్యర్థి అయితగాని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం బి.ఎస్పీ ప్రచారంలో భాగంగా హర్యా తండా,సూర్యా తండా,పంగిడి గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. యువత ఆలోచించి తమ అమూల్య మైన ఓటును బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తు కు ఓటు వేయాలని కోరారు. ఎస్సి ఎస్టీ బి.సి మైనార్టీ వర్గాల సంక్షేమానికి బి.ఎస్పీ కృషి చేస్తుందని తెలిపారు. ఇంత కాలం అగ్రకుల నాయకులే జిల్లా ను పాలించారని,బి.సి.నైన తనను గెలిపించాలని కోరారు.

# కొనకళ్ళ సుధారాణికి జాతీయ పురస్కారం

## - అందించిన నార్త్ ఢిల్లీ కల్చరల్ అకాడమీ



**సత్తుపల్లి, సూర్య మేజర్ న్యూస్**

పట్టణానికి చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యురాలు, సమాజ సేవకురాలు, సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు డాక్టర్ కొనకళ్ళ సుధారాణికి నార్త్ ఢిల్లీ కల్చరల్ అకాడమీ జాతీయ స్థాయి పురస్కారంతో సత్కరించింది. ఆదివారం హైదరాబాదులోని తెలంగాణ సారస్వత పరిషత్ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమెకు ఈ పురస్కారాన్ని అందజేసింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత జడ్జి చంద్రకుమార్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విశ్రాంత రిజిస్ట్రార్ గౌరీ శంకర్, నర్సాపూర్ మండల్ మైనారిటీ ప్రెసిడెంట్ గౌస్ పాషా, పేరడీ సింగర్ గురుస్వామి హాజరయ్యారు.. జస్టిస్ చంద్రకుమార్ చేతుల మీదుగా సుధారాణి ఈ పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నార్త్ ఢిల్లీ కల్చరల్ అకాడమీ అధ్యక్షులు అర్జున్, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నిర్దోషిగా బయటకు వస్తారు

## – చంద్రబాబుకి రెగ్యులర్ బెయిల్ మంజూరుపై సండ్ర హార్షం



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఏపీ మాజీ ముఖ్యమంత్రి ,టీడీపీ జాతీయ అద్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు హైకోర్టు సోమవారం రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయటం పట్ల సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య హార్షం వ్యక్తం చేశారు.ఏ.పి ప్రభుత్వం కక్షపూరితంగా, అక్రమంగా స్కిల్ స్కాం కేసులో అరెస్ట్ చేసి జైలుకు పంపిందని, రాజకీయాల్లో మచ్చలేకుండా సుపరిపాలన అందించిన చంద్రబాబుకి హైకోర్టు బెయిల్ మంజూరు చేయడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు తప్పుడు కేసులు బనాయించడం మంచిది కాదని,కోర్టు తాజా నిర్ణయం శుభపరిణామమన్నారు.ఆయన నిర్దోషిగా బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు..

# కెసిఆర్ పథకాలే మధిరలో కమల్ రాజును గెలిపిస్తాయి

**-మధిరలో ఓటు అడిగే హక్కు బిఆర్ఎస్ కే ఉంది**

**-విలేకరుల సమావేశంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు బిఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత నామా నాగేశ్వరరావు జిల్లా పరిషత్ చైర్మన్ బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు.**



**మధిర : సూర్య (మేజర్ న్యూస్)**

మధిర అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు విజయాన్ని కాంక్షిస్తూ నేడు మధిర పట్టణంలో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం చేయాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు బిఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత నామా నాగేశ్వరరావు జిల్లా పరిషత్ చైర్మన్ బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు కోరారు. సోమవారం సభ వేదిక వద్ద ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు భారీ శ్రేణులు బిఆర్ఎస్ కార్యకర్తలు తరలిరావాలన్నారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మధిర తో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 100 స్థానాల్లో బిఆర్ఎస్ ఘన విజయం సాధించి మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారన్నారు. ముఖ్యమంత్రి అమలు చేసిన అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలోనే అగ్రగామిగా నిలిచాయన్నారు. రైతుబంధు, రైతు బీమా, రైతులకు 24 గంటలు విద్యుత్తు, దళిత బంధు, తదితర పథకాలు అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరాయని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో డిసిసిబి జిల్లా ఉపాధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వరరావు బిఆర్ఎస్ యూత్ జిల్లా అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణ చైతన్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు చిత్తారి నాగేశ్వరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, మొండితోక జయకర్ రావూరి శ్రీనివాసరావు కనుమూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కనకపూడి కాటు ఎవరికి..?

**- డైమండ్ ఓట్లను చీల్చుతుందా...?**

**- చాపకింద నీరులా పని చక్కబెట్టగలదా...?**

**- మాదిగ సామాజిక వర్గం ఆయనకు అండగా ఉండనుందా....?**

**- ఆల్ ఇండియా మహిళా ఎంపవర్ మెంట్ పార్టీకి అడ్రస్ నిలబడుతుందా**




**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రతి ఒక్కరికి ఆశ ఉంటుంది.తాము రాజకీయ నాయకులవుదామని ,సమాజానికి,ప్రజలకు సేవ చేసి పేరు తెచ్చుకోవాలని.ఇటువంటి ఆశ కలవారు తమ అదృష్టాన్ని పరిక్షించుకోవటానికి ఎన్నికల బరిలో నిలుస్తుంటారు. అయితే కొందరు పలు పార్టీల మద్దతుతో బరిలో ఉండగా,మరి కొందరు స్వతంత్రులుగా బరిలో నిలుస్తారు.ఈ కోవలోకే వస్తాడు సత్తుపల్లి వాస్తవ్యుడు కనకపూడి నాగార్జున. ఆర్ధిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉన్నా ప్రజలకు సేవ చేయాలని తాపత్రాయపడుతుంటారు.గతంలో తన భార్యను తెలుగుదేశం పార్టీ తరపున వేంసూరు జడ్పిటిసిగా అదికార పార్టీపై పోటీలో నిలబెట్టి శక్తి వంచన లేకుండా తనకున్న పరిచయాలతో,కుల బలంతో ,పార్టీ మద్దతుతో గట్టి పోటీనిచ్చారు.ఆర్దిక స్థోమత లేకపోవటం వల్లన ఆయన సతీమణి ఓటమి చెందారు.ఆనాటి నుండి రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటూ పేదలకు తనకు తోచిన విధంగా సాయం చేస్తూ ముందుకు సాగారు.సత్తుపల్లి నియోజకవర్గ ఎస్సీ కావటంతో తెలుగుదేశం పార్టీ తరపున బరిలో నిలవాలని ఉవిళ్ళూరి,తెలుగుదేశం జాతీయ నాయకుడు చంద్రబాబును కలిసి తన మనస్సులోని మాటను ఆయన చెవిలో ఊదారు.అయితే మారిన రాజకీయ పరిణామాల నేపద్యంలో తెలంగాణలో పార్టీ బరిలో నిలవకపోవటంతో నిరాశ చెందిన నాగార్జున్ ,తక్షణమే మరో జాతీయ పార్టీ అయిన ఆల్ ఇండియా మహిళా ఎంపర్ మెంట్ లో జాయిన్ అయి బీ.ఫారమ్ తెచ్చుకుని నామినేషన్ దాఖలు చేశారు.డైమండ్ గుర్తతో తాను బరిలో ఉన్నానని, అధికార, ప్రతిపక్ష పార్టీల ఓట్లను చీల్చుతానని చెపుతున్నారు కనకపూడి. ఎస్.సి మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావటం,నియోజకవర్గంలో ఎం.ఆర్.పి.ఎస్ నాయకులతో మంచి సత్సంబందాలు కలిగి ఉండటం,గత కొన్నేళ్ళుగా విలేకరి వృతిలో కొనసాగుతుండటం, తనకున్న పరిచయాలతో




తప్పకుండా సుమారు 5 నుండి 10వేల ఓట్లను చీల్చుతానంటున్నారు. అందరిలా హంగు ఆర్బాటాలతో ప్రచారం చేయాల్సిన పని లేదని,చాపకింద నీరులా తన పని తాను చేసుకుంటున్నానని,తప్పకుండా ప్రజలు తనని దీవిస్తారంటున్నారు.తన వజ్రం (డైమండ్) గుర్తు తప్పకుండా ప్రజాధారణ పొందుతుందని,ఆల్ ఇండియా మహిళా ఎంపవర్ మెంట్ పార్టీ అడ్రస్ ను నియోజకవర్గంలో స్తిరంగా ఉంచుతానంటున్నారు .తన ఎన్నికల గుర్తు వజ్రం(డైమండ్) పై అత్యదిక ఓట్లు వేసి ఆశీర్వదించాలని,తనను గెలిపిస్తే కేంద్రం నుండి నిధులు తెచ్చి ప్రజల చిరకాల కోర్కెలు తీరుస్తానంటన్నారు నాగార్జున్ .చూడాలి మరి ప్రజలు నాగార్జునకు ఏ విధంగా మద్దతు తెలుపుతారో.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది సీట్లు కాంగ్రెస్ గెలుస్తుంది

## –తెలంగాణలో ఏర్పడేది కాంగ్రెస్ ప్రభుత్వ మే

## – విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి రేణుకా చౌదరి

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్ )**




తెలంగాణా రాష్ట్రంలో ఏర్పడబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి అన్నారు.ఎన్ని అండ్డంకులు వచ్చిన ఖమ్మం లో 10 కి 10 గెలుస్తామని ధీమా వ్యక్తంచేశారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూకాంగ్రెస్ 6 గ్యారెంటీలు ప్రజలు ఆశీర్వదిస్తారన్నారు.కష్టపడి యువకులు చదువుకుని పరీక్షలు రాస్తే పదే పదే లీకులు చేస్తూ ఉద్యోగం ఇవ్వలేని స్థితి ఇది ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు ఎదిగిన పిల్లలు ఉద్యోగం లేక ఇంటి నుండి బయటకి వెళ్ళలేక తల్లిదండ్రుల అవస్థలు పడుతున్నారని,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అందరూ విజయం సాధిస్తారన్నారు.డిసెంబర్ 3 తేదీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ను గెలిపించ బోతున్నారని తెలిపారు.బి.ఆర్.ఎస్ ప్రభుత్వం చేసే అప్రజాస్వామిక చర్యలు, అనితివేత వల్ల ఇంకా కాంగ్రెస్ వైపు ప్రజలు నిలబడతారని అన్నారు.మళ్లీ చరిత్ర పునరావృత్తం అవుతుందని,కాంగ్రెస్ పార్టీ అఖండ మెజారిటీ తో విజయం సాధిస్తుందన్నారు.అన్ని వర్గాలు ముస్లీం ,క్రిస్టియన్,హిందూ ,ఇతర కులాల వారు కులాలకు ,మతాలకు అతీతంగా కాంగ్రెస్ వైపు వస్తున్నారని పేర్కొన్నారు.నేను కేంద్ర మంత్రిగా వున్నప్పుడే జిల్లా అభివృద్ధికి కృషి చేశానని,కేంద్ర విద్యాలయాలు,పర్యాటక రంగం,రైల్వే స్టేషన్ జిల్లాలో అభివృద్ధి చేసిన ఘనత కూడా నాదేనన్నారు.రైతులకు ఇంకా రైతుభంధు రాలేదని,ధర అడిగినందుకు రైతులకు బేడీలు వేసిన ప్రభుత్వం భారాస ప్రభుత్వం అని తెలిపారు.స్వర్గీయ రాజీవ్ గాంధీ సెల్ ఫోన్ ఐటీ రంగాన్ని దేశానికి తీసుకొచ్చారని, మన యువకులు లక్షలమంది ఉద్యోగాలు చేస్తున్నారంటే అధి కాంగ్రెస్ పార్టీ ఘనతేనన్నారుమాజీ మంత్రి సంభాని ,యడవల్లి కృష్ణ ఇబ్బంది పడింది వాస్తవమేనని,కానీ కొన్ని నిర్ణయాలు తీసుకునే ముందు కొంత ఇబ్బంది వుంటుందని అన్నారు. పార్టీలపొత్తు ,కుల సమీకరణలు , పార్టీ అవసరాలు కూడా ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందని, త్వరలో వారు కూడా మళ్లీ కాంగ్రెస్ లోకి వస్తారని అన్నారు.చంద్రబాబు అరెస్ట్ విధానాన్ని ఖండించామని, టీడీపీ వారు , సీపీఐ ,కొన్ని స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి కాంగ్రెస్ కు సపోర్ట్ చేయడం చాలా సంతోషకరమన్నారు.

సి.పి.ఐ పార్టీకీ కొత్తగూడెం లో ప్రచారం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వాహక అద్యక్షులు దీపక్ చౌదరి టి.పి.సి.సి అధికార ప్రతినిధి కె.వి రత్నం, మాజి మార్కెట్ కమిటీ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్, ఎర్నేని రామారావు, నల్లమల వెంకటేశ్వరరావు, వడ్డేబోయిన నరసింహారావు, రామూర్తి నాయక్, చోటాబాబా తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆయుర్వేద వైద్యురాలు కొనకళ్ల సుధారాణి కి నార్త్ ఢిల్లీ కాల్చరల్ జాతీయ పురస్కారం



-అభినందించిన ప్రముఖులు

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – గత 10 సంవత్సరాలుగా సత్తుపల్లి పట్టణంలో ఎనలేని వైద్య సేవలు అందిస్తూ దీర్ఘ కాలిక వ్యాధులను సైతం నయం చేస్తూ రోగుల ప్రాణాలను నిలపెడుతూ ఆయుర్వేద వైద్య వృత్తిలో ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న ప్రముఖ సమాజ సేవకురాలు, ఆయుర్వేద వైద్యురాలు,సుధా హెర్బల్ చారిట్రబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు కొనకళ్ల సుధారాణి వైద్య సేవలను గుర్తించి నార్త్ ఢిల్లీ కాల్చరల్ అకాడమీ జాతీయ స్థాయి పురస్కారాన్ని ఆదివారం అందించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఉమ్మడి హై కోర్టు రిటైర్డ్ జడ్జి శ్రీ చంద్ర కుమార్,పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం విశ్రాంత రిజిస్టర్ గౌరి శంకర్, నర్సాపూర్ మండల మైనారిటీ అధ్యక్షులు గౌస్ పాషా, పెరడీ గాయకులు గురుస్వామి పాల్గొనగా అతిరధ మహారథుల నడుమ ఎంతో అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమం లో రిటైర్డ్ జడ్జి చంద్రమోహన్ చేతుల మీదిగా డాక్టర్ కొనకళ్ల సుధారాణి జాతీయ పురస్కారం అందుకున్నారు. అనంతరం పురస్కార నేత్రి సుధా కొనకళ్ల మాట్లాడుతూ తాను ఎంచుకున్న వైద్య వృత్తి లో రోగులకు సేవలందిస్తూ సత్తుపల్లి, పరిసర ప్రాంత మండలాల ప్రజలకు తనకు సాధ్యమైనంత వరకు వైద్య వృత్తిలో సంపాదించిన సంపాదనలో ప్రజల శ్రేయస్సు కోసం పేద విద్యార్థుల చదువులకు ఉపయోగిస్తూ మహానందం పొడుతున్నానన్నారు. పేదవారికి సహాయం చేయడంలో కలిగే ఆత్మ సంతృప్తి ఎన్ని కోట్ల రూపాయాలు సంపాదించిన వారిలో కూడా ఉండదని తెలిపారు. ఏ దిశలో తన సేవ కార్యక్రమాలను గుర్తించి నార్త్ ఢిల్లీ కాల్చరల్



అకాడమీ వారు జాతీయ పురస్కారాన్ని అందించడం పట్ల సమాజంలో తన బాధ్యత పెరిగిందని అన్నారు. ఢిల్లీ కల్చరల్ అకాడమీ వారికీ ధన్యవాదములు తెలిపారు. ఈ స్థాయి కి రావడానికి తన తల్లి తండ్రులు కారణమని వారు బాధ్యతగా పెంచడం చెతే ఈ రోజు ఈ సేవ పురస్కారం అందుకున్నానని జన్మనిచ్చిన తల్లితండ్రులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో కల్చరల్ అకాడమీ అధ్యక్షులు అర్జున్,నరేందర్ గౌడ్ పాల్గొన్నారు.

## పార్కుల గండి, నాచారం గ్రామాల నుండి బిఆర్ఎస్‌లోకి వలసల జాతర



-మెచ్చా కు జై కొడుతున్న ప్రజలు..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో రోజురోజుకు బిఆర్ఎస్ పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయి. బిఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు చేసిన అభివృద్ధికి ఆకర్షితులైన మండల ప్రజలు పలు గ్రామాల నుండి స్వచ్ఛందంగా బిఆర్ఎస్ కండువాలను కప్పుకుంటున్నారు. ఈ క్రమంలోనే సోమవారం మండల పరిధిలోని పార్కుల గండి, నాచారం గ్రామాల నుండి సుమారు 20 కుటుంబాలు బిఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావును గెలిపిస్తామని అభివృద్ధి ఉన్నచోటే మేము కూడా ఉంటామని ప్రజలు తెలుపుతున్నారు. ఈ దిశలోనే బిఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, సోయం వీరభద్రం,చీకటి రామారావు, శ్రీను, బేతిని నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి

### -కూనంనేని సాంబశివరావును గెలిపిద్దాం

చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తేనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచలోని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు ఇంటింటికి గడప గడపకి తిరిగి కాంగ్రెస్ మేనిఫెస్టో, ఆరు గ్యారెంటీలను ప్రజలకి వివరించాలని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వృద్ధులకు పెన్షన్లు రైతులకు రుణమాఫీ యువకులకు ఉద్యోగాలు కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలతో పాటు 36 అంశాల కాంగ్రెస్ మేనిఫెస్టోను వివరిస్తు కాంగ్రెస్, సిపిఎం, జనసమితి బలపరిచిన సిపిఐ పార్టీ అభ్యర్థి కూనంనేని సాంబశివరావును గెలిపించే విధంగా ప్రచారం చేయాలన్నారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ ను శాలువా కప్పి సన్మానించారు.

## దుర్మార్గపు పాలనను సాగనంపుదాం

**- కొత్తగూడెంను సన్ స్ట్రోక్ నుండి కాపాడుకుందాం**

**- ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని**



చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – ఒక్క సారి అవకాశం ఇవ్వండి, ఇదే నాకు ఆఖరి అవకాశం, మరోసారి ఎన్నికల్లో నిలబడనూ అంటూ ప్రజలకు మాయ మాటలు చెప్పినమ్మించి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఆసన్నమైందని, కొత్తగూడెం నియోజకవర్గాన్ని సన్ స్ట్రోక్ నుండి కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని సాంబశివరావు అన్నారు. కాంగ్రెస్, సిపిఎం, టిజేఎస్, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీలు బలపరిచిన సిపిఐ అభ్యర్థి కూనంనేని ఎన్నికల ప్రచారం సోమవారం చుంచుపల్లి మండల పరిధిలోని సుభాష్‌చంద్రబోస్ నగర్, మేషన్‌నగర్ కాలనీ, టూ ఇంక్లైన్, 4-ఇంక్లైన్ , నాగయ్యగడ్డ, చిట్టిరామవరం, 14 నెంబర్, రామవరంతో పాటు పలు ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి హారతులు పట్టారు. అనంతరం కూనంనేని మాట్లాడుతూ ప్రశాంతతకు మారుపేరుగా ఉన్న కొత్తగూడెం నియోజకవర్గాన్ని గత కొంత కాలంగా అశాంతి రాజ్యమేలుతోందన్నారు. పోడిడీ దారులు, దొంగలు, ద్రోహులు, హంతకులు ఇష్టాను సారంగా వ్యవహరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఈ రాంబధులను తుడిచెట్టే గాలివాన మిత్రపక్షాలు బలపరిచిన సిపిఐ రూపంలో వస్తోందని, వారు కనిచూపు మేరకు కూడా కనిపించకుండా కొట్టుకుపోవడం ఖాయమన్నారు. తమకు రక్షణగా ఉంటారనే ఉద్దేశ్యంతోనే ప్రజలు వారి తరుపున ప్రజాప్రతినిధిని ఎన్నుకుంటారని, కానీ ఇక్కడి అందుకు విరుద్ధంగా కంచే చేనును మేసేస్తోందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వస్తే ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని, 6 గ్యారెంటీలు నూటికి నూరు పాళ్లు అమలు చేసి తీరుతారని చెప్పారు. మహిళలు ఆర్టీసి బస్సుల్లో ఉచిత రవాణా సదుపాయం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ప్రతీ కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌తో పాటు అనేక పథకాలు ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెడుతున్నారని చెప్పారు. ఇదే ఒప్పందాన్ని త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ బిజేపికి సపోర్టు చేస్తోందన్నారు. త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతోందని, తిన్న ప్రతీ రూపాయి కక్కించి ప్రజలకు చూపుతుందన్నారు. మిత్రపక్షాలు బలపరిచిన కొత్తగూడెం నియోజకవర్గ సిపిఐ అభ్యర్థి ఎన్నికల గుర్తు కంకి కొడవలికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కూనంనేని కోరారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, మునిగడప పద్మ, బానోత్ శ్రీనుతో పాటు కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.





## మండలంలో మావోయిస్టు వాల్ పోస్టర్ల కలకలం





**గుండాల,సూర్య (మేజర్ న్యూస్)**– శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మండలంలో సోమవారం మావోయిస్టు వాల్ పోస్టర్లు కలకలం సృష్టించాయి. మండల పరిధిలోని గుండాల గలభ రహదారి లో పోతిరెడ్డిగూడెం గ్రామ సమీపంలోని గ్రామ పంచాయితీ బెంచ్ పై, రాళ్లవాగు వంతెన పై ఇల్లందు నర్సంపేట ఏరియా కమిటీ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) పేరిట వాల్ పోస్టర్లు వెలిశాయి. విప్లవోద్యమాన్ని నిర్మించడానికి శత్రువు తలపెట్టిన కమాండో, డ్రోన్, హెలికాప్టర్, బాంబు దాడులను పిఎల్ జిఏ సాహసోపేతంగా తిప్పి కొట్టి పార్టీనీ రక్షించుకుందామని, పోలీసు బలగాలు తలపెట్టిన అభిమానులను ఓడించి శత్రువు మోరల్స్ ను దెబ్బతీద్దామని, గ్రామాలలో ఇన్ఫార్మర్ వ్యవస్థను ధ్వంసం చేసి గ్రామస్థాయి కమిటీలను బలోపేతం చేసి ప్రజలను సంఘటితం చేద్దామని, పోలీసు క్యాంపులకు, బూటకపు ఎన్కౌంటర్లకు, ప్రభుత్వం బూటకపు అభివృద్ధికి వ్యతిరేకంగా ప్రజలను విస్తృతంగా పోరాటాలలోకి కదిలిద్దామని ఆ వాల్ పోస్టర్లలో పేర్కొన్నారు. అప్రమత్తమైన గుండాల పోలీసులు వాల్ పోస్టర్లను తొలగించారు.

# దేశానికి కేరళ మోడల్ ప్రజా పరిపాలన కావాలి

- భద్రాచలంకు తీవ్ర అన్యాయం చేసింది బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ లే....
- ఐదు గ్రామపంచాయతీ లనుతెచ్చే దమ్ము బిఆర్ఎస్ కు లేదా? సమర్థులా?
- భద్రాచలం అభివృద్ధి కావాలంటే పోరాడేవారు కావాలి....
- సిపిఎం గెలిస్తే భద్రాచలం అభివృద్ధే లక్ష్యసాధనగా పనిచేస్తుంది.....
- సిపిఎం గెలిచే మొదటి సీటు భద్రాచలం...
- ఈ నెల 25న నియోజకవర్గంలో కేంద్ర నాయకుల పర్యటన
- సిపిఎం పోలిట్ బ్యూరో రాఘవన్, కేంద్ర కమిటీ సభ్యులు వెంకట్




**భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)** – రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం గెలిచే మొదటి సీటు భద్రాచలం సీటు అని మాజీ పార్లమెంట్ సభ్యులు విజయ రాఘవన్, కేంద్ర కమిటీ సభ్యులు వెంకట్ అన్నారు. విద్య, వైద్యం, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజా పరిపాలన అందిస్తున్న కేరళ మోడల్ దేశానికి ఆదర్శమని, దేశానికి కేరళ మోడల్ పాలన కావాలని, నేడు సమాజంలో రాజకీయ విలువలు నశిస్తున్నాయని, విలువలతో కూడిన రాజకీయాలు కావాలని, అసమర్థులు అవకాశవాదులను ఓడించి భద్రాచలం నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి కారం పుల్లయ్యను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కెసిఆర్, కేటీఆర్, కవిత, హరీష్‌రావులు ఈ నలుగురు తెలంగాణను పాలిస్తున్నారని విమర్శించారు. భద్రాచలంకు తీవ్ర అన్యాయం చేసిన బిఆర్ఎస్‌కి ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. 5గ్రామపంచాయతీలు తెచ్చే దమ్ము బిఆర్ఎస్‌లకు లేదా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ భద్రాచలంకు ఎందుకు రావటం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కేటీఆర్ భద్రాచలం పర్యటన అహంభావపూరితంగా ఉందని, భద్రాచలం ప్రాంతం ఎదుర్కొంటున్న సమస్యలు ప్రస్తావన కూడా చేయకపోవడం దారుణమన్నారు. పోలవరం ముంపు, 5 పంచాయితీలు సమస్య ప్రస్తావనే లేదన్నారు. భద్రాచలం నియోజకవర్గం లో బి ఆర్ ఎస్ ను ప్రజలు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఏం చేశాడని? ఏ కోలమానంతో ఓట్లు అడుగుతారన్నారు. పోడుభూమి, ఉపాధి, తునికాకు బోనస్‌పై వీరయ్య ఏనాడైనా మాట్లాడాడా? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ అభ్యర్థులు స్పాన్సర్ క్యాండిడేట్లేనన్నారు. భద్రాచలంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. అత్యంత సౌకర్యవంతమైన, ప్రశాంతమైన ప్రాంతం, సిపిఎం అనేక త్యాగాలుచేసిన గడ్డ భద్రాచలం గడ్డ అన్నారు. భద్రాచలం అభివృద్ధి కావాలంటే పోరాడేవారు కావాలని, కామ్రేడ్ కారం పుల్లయ్య గెలిస్తే భద్రాచలం ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తామని, ఆదివాసీ హక్కుల కోసం పోరాడుతామని, గిరిజనేతర ప్రజల హక్కులను కాపాడతామని పేర్కొన్నారు. సిపిఎం గిరిజన, గిరిజనేతర ప్రజల ఐక్యతను ముందుకు తీసుకుపోతుందని అన్నారు. రాష్ట్రంలో సిపిఎం గెలిచే మొదటి సీటు భద్రాచలమన్నారు.

**– నియోజకవర్గంలో సిపిఎం కేంద్ర నాయకుల పర్యటన**

సిపిఎం భద్రాచలం నియోజకవర్గం అభ్యర్థి కారం పుల్లయ్య విజయం కోరుతూ ఈ నెల 25 న త్రిపుర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు మాణిక్ సర్కార్ వాజేడు మండలం, భద్రాచలం పట్టణంలలో పర్యటించనున్నారని, 27 న సిపిఎం సభ్యులు మాజీ రాజ్యసభ సభ్యురాలు బృందాకారత్, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్‌లు చర్ల, దుమ్ముగూడెం మండలాలలో జరిగే ప్రచార సభలో పాల్గొంటారని సిపిఎం భద్రాచలం నియోజకవర్గం కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఎం రేణుక, సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, పి. సంతోష్ కుమార్, నాదెళ్ల లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

**– ప్రచారంలో ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి జలగం**



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రజా సమస్యలు తెలుసుకుంటూ. అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని .కొత్తగూడెం నియోజకవర్గం ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి జలగం వెంకట్రావు అన్నారు. సోమవారం మండలపరిధిలోని కేటీపీఎస్ గేటు ముందు ప్రశాంత్‌కాలనీ, వెంగళరావుకాలనీ, రామ్‌నగర్ 8వ వార్డుల్లో జలగం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. వెంగళరావు కాలనీలోని స్థానిక సమస్యల గురించి మహిళలు వెంకట్రావు దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి జలగం మాట్లాడుతూ ఏటి బేస్ ఉన్న ప్లాంట్‌ని తొలగించడంతో కార్మికులు జిల్లా చెదిరి ఇతర ప్రాంతాల్లో పనులు చేసుకోవడం జరుగుతుంది. నూతన పరిశ్రమలు ఏర్పాటు చేస్తే స్థానికులు స్థానికంగా ఉపాధి దొరికే అవకాశాలు ఉన్నాయి. భవిష్యత్తులో నేను అసంఘటిత సంఘటిత కార్మికులకు స్థానికంగా ఉపాధి కల్పించే పనులు చేస్తానని, విద్యా వైద్యంపై దృష్టి పెడతానని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ప్రజలు సింహం గుర్తుకే ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమాల అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింత వెంకట్రావు నివాసానికి జలగం వెంకట్రావు వెళ్లి గెలుపే లక్ష్యంగా అందరు కలిసి పనిచేయాలని కోరారు.

# చర్లలో జరిగే ప్రచార సభను జయప్రదం చేయండి

**–నిరుపేదలు, దళితగిరిజనులు సభకు భారీగా తరలిరావాలి**

**–ముఖ్యకార్యకర్తల సమావేశంలో టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్....**

చర్ల , సూర్య (మేజర్ న్యూస్)– చర్ల బస్టాండులో మంగళవారం చర్లలో ఉదయం10 గంటలకు జరగనున్న భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదేం వీరయ్య ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కార్నర్ సభను విజయవంతం చేయాలని టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. చర్ల మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల తో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నల్లపు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అవలంభిస్తున్న దొరల పాలన వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని, ఆ ప్రభుత్వాన్ని ఓడించేందుకు కావాల్సిన చర్యలు తీసుకునేందుకు అత్యంత కీలక నిర్ణయాలు తీసుకుంటారని అన్నారు. అంతే కాకుండా ఐదు గ్యారంటీ స్కీమ్ లను ప్రతి ఒక్కరూ ప్రజల్లోకి తీసుకువెళ్లి ఈసారి అత్యధిక మెజారిటీతో భద్రాచలం నియోజకవర్గం అభ్యర్థి పొదేం వీరయ్య ను గెలిపించాలని, తెలిపారు. అందుకోసమే.. ఈ సభకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సీఎల్పీ లీడర్ బట్టి విక్రమార్క మాజీ మంత్రి కాంగ్రెస్ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు మాజీ పార్లమెంటు సభ్యులు కాంగ్రెస్ నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ హాజరుకానున్నారని భద్రాచలం నియోజకవర్గ అభ్యర్థి పొదేం వీరయ్య ప్రచార బహిరంగ సభలో పాల్గొంటారని ఈ సభలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేసే ఐదు పథకాలు ప్రకటించనున్న కాంగ్రెస్ అగ్రనేతలు, వాటి అమలు తీరును వివరిస్తారని అన్నారు. కావున ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు సిపిఐ టీజేఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్నర్ మీటింగ్ ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు తోట మల్ల వరప్రసాద్ సుందరి సురేష్ మైపా జోగారావు, మేడి రమేష్, సంతోష్, బట్ట బాలకృష్ణ, కర్నాటి మధు, మైపా చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో కార్తీక సోమవార పూజలు



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – పరమశివుడికి అత్యంత ప్రీతికరమైన కార్తీక మాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ఉన్న శివాలయాలని భక్తులతో కిక్కిరిసిపోయాయి. మహిళలు పెద్ద ఎత్తున ఆలయాల్లో కార్తీక దీపాలు వెలిగించి, ముక్కంటిని దర్శించుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయం, నామవరం గ్రామంలోని శ్రీ బాలా త్రిపుర సమేత యోగేశ్వర ఆలయాల్లో కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని స్వామివారికి విశేష పూజలు, అర్చనలు, పంచామృత అభిషేకాలు, మహన్యాస పూర్వక ఏకాభిదశ రుద్రాభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో మహిళలు పెద్ద ఎత్తున కార్తీక దీపాలు వెలిగించారు. శ్రీ బ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని రుంజా లాల్ మహమ్మద్ దంపతులు ఏర్పాటు చేశారు. కార్తీక సోమవారాన్న పురస్కరించుకొని స్వామివారిని ఎంపీపీ సున్నం లలిత, దేవాదాయ ధర్మాదాయ కొత్తగూడెం డివిజనల్ ఇన్స్పెక్టర్ బెల్ సింగ్, శివాలయ పునర్నిర్మాణ ధర్మకర్త మారగాని శ్రీనివాసరావు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

# పాయం గెలుపు కోసం సిపిఐ కాంగ్రెస్ ఆధ్వర్యంలోముమ్మర ప్రచారం

ఆళ్లపల్లి:సూర్య (మేజర్ న్యూస్) – సిపిఐ బలపరిచిన పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గెలుపు కోసం సోమవారం మండల కేంద్రంలో ఇంటింటి కి ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాయం రామ నర్సయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆళ్లపల్లి వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య లు మాట్లాడుతూ చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి పాయం వెంకటేశ్వర్లు పి బంపర్ మెజార్టీతో గెలిపించాలని వారు అభ్యర్థించారు. రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీ అని వారు ధిమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, 6 గ్యారంటీలు యువత డిక్లరేషన్ చేస్తుందని ప్రజలు గుర్తుంచుకోవాలని వారు తెలిపారు. ప్రజలలో కాంగ్రెస్ కి మంచి ప్రజాదరణ ఉందని తెలంగాణలో కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఐ నాయకులు బుర్ర వెంకన్న,సదానంద చారి,వాసం శ్రీకాంత్, మహమ్మద్ అతహార్, గుంతోజు శివ,మండలోజు ప్రశాంత్, ఇమ్మానియేలు, రేసు సురెందర్, కరకపల్లి సుధాకర్, సాబీర్, ముత్తిలింగం, సిరినోముల శ్రీనివాసరావు, ముత్యం, నాని,సతీష్, రాజు, ప్రవీణ్, కమలాకర్,నులకతాటి శ్రీను, మెషక్, రాంబాబు, లక్ష్మీ నర్స్, మహిళా నాయకులు బుర్ర పాపమ్మ, వాసం సుశీల, కుమారి తదితరులు పాల్గొన్నారు.



# కంటికి రెప్పలా కాపాడుతా



- నా తుది శ్వాస వరకు కొత్తగూడెం అభివృద్ధికి పాటుపడతా
- ప్రజా పోరాటాల గడ్డ కొత్తగూడెం
- ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందజేస్తా
- నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – తుది శ్వాస వరకు కొత్తగూడెం అభివృద్ధికి పాటుపడతానని కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం కొత్తగూడెం పట్టణంలోని శేషగిరి భవన్ నందు దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో దళిత సంఘాల ప్రతినిధి పూసపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గం దళిత వర్గాలు కాంగ్రెస్, సిపిఎం, టిడిపి, టీజేఎస్, ప్రజాపంతా పార్టీలు బలపరుస్తున్న సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావుకు మద్దతు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఐ అభ్యర్థి సాంబశివరావు మాట్లాడుతూ కొత్తగూడెంలోని దళిత సంఘాలు పోటీలో ఉన్న నాకు మద్దతు ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. కొత్తగూడెంలోని ప్రతి దళిత బిడ్డను నా కన్నబిడ్డల ఆదరిస్తారని ఆయన తెలిపారు. గూడెంలోని పేద దళితుల శ్రామిక వర్గం పట్ల ఉద్యమాల్లో పోరాటం చేసిన ఘనత సిపిఐ పార్టీ దేనన్నారు. నేడు పోటీలో ఉన్న కొంతమంది నాయకులు అసత్య ప్రచారం చేసుకుంటూ తిరుగుతున్నారన్నారు. పట్టణ పరిసర ప్రాంతాలలో ఎన్నో కాలనీలను 45 సంవత్సరాల నా రాజకీయ జీవితంలో నేను నిర్మించినవేనని ఆయన గుర్తుచేశారు. ఎంతోమంది సింగరేణి ఇతర ప్రభుత్వ ఉద్యోగుల తల్లిదండ్రులకు ఉన్న పెన్షన్, రేషన్ కార్డులను తొలగించారన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులను తొలగించి అక్షయపాత్ర పేరుతో ఎంతోమంది కార్మికుల పొట్టలు కొట్టారని గుర్తుచేశారు. కొత్తగూడెం పట్టణంలో అంబేద్కర్ భవనం, విగ్రహ ఏర్పాటుకు కృషి చేశానన్నారు. ఈ నెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో కంకి కొడవలి గుర్తుపై మీ ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే.సాబీర్‌పాషా, దళిత నాయకులు బందెల నరసయ్య, అంతోటి నాగేశ్వరరావు, మంద హనుమంతు, గిద్ల పరంజ్యోతి, గుండా రమేష్, తుంపురు వీరస్వామి, భూపతి అశోక్, బొంకురి పరమేష్, సలిగంటి శ్రీనివాస్, బత్తుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

---

# బే షరతుగా పత్రిక ప్రతినిధులకు ఎమ్మెల్సీ తాత మధు క్షమాపణ చెప్పాలి

**– భద్రాచలం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొదెం వీరయ్య**



భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – నిజాలను నిర్భయంగావ్రాసి ప్రజలకు చేరవేసి, సమాజ శ్రేయస్సు కోరుకునే పాత్రికేయులు అలాంటి వారిపై బి ఆర్ఎస్ భద్రాచలం నియోజవర్గ ఇన్చార్జి ఎమ్మెల్సీ తాత మధు,భద్రాచలం ఆ పార్టీ నాయకులు అవమానపరిచే వ్యవహార శైలిని తీవ్రంగా భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఖండించారు. సమాజంలో జరిగే మంచి చెడులను, రాజకీయ, ఆర్థిక విషయాలను ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా, సమాజ శ్రేయస్సు కోసం, వారి కలం, గళంతో నిత్యం వార్తలు సేకరించి ప్రజలకు ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా ఉండి ప్రజాస్వామ్యం దేశంలో ఫోర్త్ పిల్లర్‌గా ఉన్న మీడియా మిత్రులను అవమానపరచడం ఎంతవరకు సబబు అన్నారు. ఎమ్మెల్సీ తాతా మధు భద్రాచలం ఆ పార్టీ నాయకులు అధికార మదంతో పాత్రికేయులను అవమానపరిచిన ఎమ్మెల్సీ తాతా మధు, ఆ పార్టీ నాయకులు మీడియా మిత్రులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భద్రాచలం పత్రికా ప్రతినిధుల గురించి ఎమ్మెల్సీ తాతా మధుకి ఏమి తెలుసు అని పోదెం ప్రశ్నించారు. ప్రత్యేక రాష్ట్ర తెలంగాణ ఉద్యమంలో, భద్రాద్రి రాముడు తెలంగాణ దేవుడు అనే నినాదంతో ఉద్యమం చేసి, ఆమరణ దీక్షలు సైతం చేసి, నేడు భద్రాచల ప్రాంతం తెలంగాణలో ఉండటానికి కారణమైన నిజమైన పోరాటయదులు భద్రాచలం పత్రిక ప్రతినిధులే అని తెలిపారు. ఆరోజు భద్రాచలం గురించి వారు పోరాడుతూ, భద్రాచల ప్రజలలో చైతన్యం తెచ్చి, ఉద్యమ జ్వాలను రగల్చకపోతే, ఈరోజు పోలవరం ముంపులో భద్రాచలం జల సమాధి అయ్యుండేది, భద్రాద్రి గడ్డకే ఊపిరి పోసిన పత్రికా ప్రతినిధులను అవమానించడం, భద్రాచలం నియోజకవర్గ ప్రజలను అవమానించినట్టే. భద్రాచలం ప్రాంతానికి మంచి చేయడానికి నిత్యం శ్రమించే పత్రిక ప్రతినిధులను అవమానించటానికి ఎమ్మెల్సీ తాత మధుకి ఏ అధికారం తో భద్రాచలం మీడియా మిత్రులను అవమానపరిచారని ధ్వజమెత్తారు. ఖమ్మం వాసికి భద్రాచలం పత్రిక ప్రతినిధులపై పెత్తనం ఏంటి, తెలంగాణ ఉద్యమ సమయంలో అసలు భారతదేశంలో ఉన్నాడా......? పత్రిక ప్రతినిధులు భద్రాచలం ప్రాంతం కోసం చేసిన పోరాటాలు, అమరన దీక్షల గురించి తెలుసుకోకుండా, వారిని అవమానిస్తూ ఉంటే భద్రాచల శాసనసభ్యునిగా, భద్రాచలం ప్రాంత వాసిగాచూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఎమ్మెల్సీతాత మధుకి ఇక్కడ వారి గురించి తెలియకపోయి ఉండొచ్చు, ఇక్కడి బిఆర్ ఎస్ నాయకులు ఆయనకు తెలియజేయకుండా ఆయనకు వత్తాసు పలకటం చాలా బాధాకరమన్నారు. ఇకనైనా పత్రికా ప్రతినిధులపై మీ వ్యవహార శైలిని మార్చుకోవాలని, బేశరత్తుగా పత్రికా ప్రతినిధులకు క్షమాపణ కోరాలని ప్రకటన ద్వారాపొ దెం డిమాండ్ చేశారు..

## శివాలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు



అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్)–మండల కేంద్రం అశ్వారావుపేటలో కార్తీక సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో తెల్లవారుఝామున 4గంటల సమయం నుండే భక్తులు ఆలయాల్లో బారులు దీరారు. పుణ్యస్నానాలు ఆచరించి భక్తులు స్వామివారికి అభిషేకాలను తేనె, ఆవుపాలు, విభూది, పళ్ళరసాలు, కొబ్బరినీళ్ళు, పువ్వులు తదితర ద్రవ్యాలతో వైభవోపేతంగా నిర్వహించారు. దీంతో ఆలయాలు హరహర నామ స్మరణతో మారుమ్రోగాయి. పట్టణ పరిధిలోని కోనేటిబజార్‌ల వద్ద వేంచేసి ఉన్న శివాలయం, వాసవి కన్యాకాపరమేశ్వరి దేవస్థానం వద్ద గల శివాలయంతో పాటు మండల పరిధిలోని వినాయకపురం దేవాలయం వద్ద గల శివాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు జరిపారు. అదే విధంగా ఆలయాల వద్ద తెల్లవారుజామునుండే భక్తులు దీపారాధనలు చేయడం జరిగింది. అంతేకాకుండా కార్తీకసోమవారం నేపథ్యంలో పలువురు భక్తులు పుట్టలో పాలుపోసి మొక్కుబడులు సమర్పించారు.

## ఓటు చైతన్యంపై మరకా.. మంచిదే కవితా సంకలనం



అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–ఎన్నికల నేపథ్యంలో ఓటు చైతన్యంపై స్థానిక కవి, రచయిత డాక్టర్ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు సంపాదకత్వంలో విద్యార్థులు వ్రాసిన కవిత్వం మరకామంచిదే పుస్తకాన్ని సోమవారం ఆవిష్కరించడం జరిగింది. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల పరిశీలకులు గణేష్, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి రాంబాబులు ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ ఓటర్లను చైతన్య పర్చుడంకోసం విద్యార్థులచే కవిత్వం వ్రాయించడం, దానిని పుస్తక రూపంలోకి తీసుకురావడం ఎంతో అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్క ఓటరు చైతన్యం చెంది ఓటును వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణప్రసాద్ పుస్తక సంపాదకులు కవి రచయిత ప్రభాకరాచార్యులు పాల్గొన్నారు. ఈసంకలనంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన 40 మంది విద్యార్థులు తమ కవిత్వాన్ని అక్షరీకరించారు.

# వైకుంఠ ఏకాధవి ఉత్సవాల్లో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలి





**- నిర్ధేశించిన పనులకు నిరంతర పర్యవేక్షణ చేయాలి**

**- ఎలాంటి లోటుపాట్లు లేకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలి**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్న్యూస్) - వైకుంఠ ఏకాదశి మహెూత్సవాలకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో ముక్కోటి ఏకాదశి మహెూత్సవాలు నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్దేశించిన పనులను నిరంతర పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి లోటుపాట్లు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తుల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా మన్ననలను పొందే విధంగా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మహెూత్సవ ఏర్పాట్లు పర్యవేక్షణ భద్రాచలం ఆర్డీవో, బందోబస్తు ఏర్పాట్లు పోలీస్ శాఖ చేపట్టాలని చెప్పారు. భద్రాచలం, దుమ్ముగూడెం దేవాలయాలతో పాటు భద్రాచలం వంతెన, కరకట్టను విద్యుత్ దీపాలతో అలంకరించాలని చెప్పారు. భక్తులు మహెూత్సవాలు వీక్షణకు ఎస్ఈడి స్కిన్స్ ఏర్పాటు చేయాలని చెప్పాడు.. . హంస వాహనంలోకి పరిమిత సంఖ్యలో మాత్రమే అనుమతించాలన్నారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. భక్తులకు సురక్షిత మంచినీరు సరఫరా చేసేందుకు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో మంచినీటి సరఫరాకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సబ్ కలెక్టర్, ఏఎస్పీ కార్యాలయాలల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని తెలిపారు. అత్యవసర వైద్యచికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. బాణాసంచాలు కాల్చుటలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రత్యేకంగా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మహెూత్సవ రోజుల్లో 22, 23 తేదీల్లో మద్యం, మాంసాహారాలు విక్రయాలను నిలిపివేయాలని, సమీప జిల్లాలు, రాష్ట్రాల నుండి మద్యం రవాణా నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆబ్కారి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు, డిఆర్ రవీంద్రనాథ్, దేవస్థానం ఈఓ రమాదేవి, డిపిఓ రమాకాంత్, డిసిఓ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఈఈలు భీంలా, వెంకటేశ్వరావు, వైద్యాధికారి డాక్టర్ శీరిష తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ నియంత పాలనలకు పులిస్టాప్ పెట్టాలి.

## రాష్ట్ర కమిటీ సిపిఎం సభ్యులు సోమయ్య.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్). యేటాజాబ్ క్యాలెండర్ తీస్తూ ఉద్యోగాలు కల్పిస్తామని కెసిఆర్ నిరుద్యోగులను దగా చేసి నియంత పాలన సాగిస్తున్నారని వారి పాలనలకు చినరగీతం పాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి. సోమయ్య ఓటర్లను కోరారు. సిపిఎం అసెంబ్లీ అభ్యర్థి దుగ్గి కృష్ణ విజయాన్ని కాంక్షిస్తూ లేబర్ అడ్డా వద్ద సోమవారం రోడ్ షో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల ధరలు ఆకాశాన్ని అంటాయని, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మహిళలు, కుల దురహంకార దాడులు, ప్రైవేటీకరణలు పెరిగాయన్నారు. ప్రశ్నించిన వారిపై దేశద్రోహం ముద్రలు వేస్తూ కోర్టులు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పుతూ ఇబ్బందుల గురించి చేస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ 9 ఏళ్ల పాలనలో పథకాలు ప్రవేశపెట్టి ప్రజా మద్దతు పొందాలని చూస్తున్నారని అన్నారు. లక్షల కోట్ల అప్పులు చేసి, కనీసం ఉద్యోగులకు నెలనెలా సక్రమంగా జీతాలు ఇవ్వలేని దుస్థితికి తీసుకొచ్చారని విమర్శించారు. అధికార పక్షాన్ని నిలదీయడానికి దుగ్గి కృష్ణకు నియోజకవర్గ ప్రజలంతా ఓటు వేసి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ, ఆదివాసి గిరిజన,సిఐటియు సంఘాల రాష్ట్ఆదివాసి గిరిజన,సిఐటియు సంఘాల రాష్ట్ర నాయకులు వజ్జ సురేష్, కూకట్ల శంకర్, పట్టణ నాయకులు మన్యం మోహన్ రావు, ఆలేటి కిరణ్ అబ్బాస్, సోమకృష్ణ సుజాత, బోస్, విజయ్ మోహన్ సింగ్ మూడు శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్



**- సుమారు 1500 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరిక**

పినపాక, సూర్య (మేజర్న్యూస్) - మణుగూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు సమక్షంలో అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 1500 కుటుంబాలు సోమవారం బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్, మణుగూరు మండల అధ్యక్షులు గురజాల గోపి, ఇల్లందు కాంగ్రెస్ ఎన్నికల కోఆర్డినేటర్ అశ్వాపురం ఎంపీటీసీ పోరెడ్డి విజయలక్ష్మి, మణుగూరు ఎస్టీ సెల్ అధ్యక్షులు కిషన్ నాయక్, కొండబాబు లక్ష్మయ్య, కొరివి రవి శేఖర్, కృష్ణవంశీతోపాటు ఇతర కుటుంబాలున్నాయి.

# ఎన్నికల్లో విధుల్లో ఉండే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి





**- జిల్లా నుండి 36 నియోజకవర్గాలకు పోస్టల్ బ్యాలెట్స్**

**- పోస్టల్ బ్యాలెట్స్ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారి నియామకం**

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్న్యూస్) - ఎన్నికల్లో విధులు నిర్వహించు సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. సోమవారం ఐడిఓసి మిని సమావేశపు హాలులో ఎన్నికల నోడల్ అధికారులతో కేటాయించిన విధులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ సేవలు కొరకు మార్కెటింగ్ అధికారిని నోడల్ అధికారిగా నియమించినట్లు చెప్పారు. మన జిల్లా నుండి ఇతర జిల్లాలలో పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి 2586 మంది, అలాగే ఇతర జిల్లాల నుండి మన జిల్లాలో ఓటుహక్కు వినియోగానికి 4985 మంది ఫారం 12 ద్వారా దరఖాస్తులు చేసుకున్నట్లు చెప్పారు. మన జిల్లా నుండి 36 నియోజకవర్గాలకు పోస్టల్ బ్యాలెట్స్ పంపాల్సి ఉన్నందున పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు చెప్పారు. సూక్ష్మ పరిశీలకులకు ఎల్టీయం, నివేదికలకు డిఆర్ఎ, హెూం ఓటింగ్ పర్యవేక్షణకు జడ్పి సిఈఓలను ఇన్చార్జ్ అధికారులుగా నియమించినట్లు చెప్పారు. సూక్ష్మ పరిశీలకులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహణకు షెడ్యూలు తయారు చేయాలని ఎల్టీయంకు సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలు మంచినీరు, విద్యుత్, మరుగుదొడ్లు, వీల్ చైర్లు, ర్యాంపులు ఏర్పాటు పరిశీలన నివేదికలు అందచేయాలని జడ్పి సిఈఓకు సూచించారు. గత నెలలో పిఓ, ఏపిఓలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమాలకు గైర్హాజరైన సిబ్బందికి షో కాజ్ నోటీసులు జారీ చేసి వివరణ తీసుకోవాలని చెప్పారు. ఓటుహక్కు వినియోగానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చేందుకు దివ్యాంగులకు, వయోవృద్ధులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పనకు చర్యలు చేపట్టాలని నోడల్ అధికారి లెనీనాకు సూచించారు. 512 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు అంతర్జాల సేవలు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని చెప్పారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన 228 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ కేంద్రం లోపల, బయట సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు మోడల్స్ తయారు చేయాలని స్వీప్ నోడల్ అధికారిని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనపై పిర్యాదు చేయుటకు సి విజిల్ యాప్పై అవగాహన కల్పించాలని చెప్పారు. సి విజిల్ యాప్ ప్రతి ఒక్కరూ డౌన్లోడ్ చేసుకునే విధంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు 142 కేసులకు సంబంధించి 2 కోట్ల 85 లక్షల 85 వేల నగదు సీజ్ చేయడం జరిగిందని, సీజ్ చేసిన నగదుకు సంబంధించి 122 కేసులకు 2 కోట్ల 42 లక్షల 23 వేల రూపాయలు జిల్లా గ్రీవెన్సు కమిటి ద్వారా విడుదల చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఆర్ రవీంద్రనాథ్, జడ్జి సిఈఓ విద్యాలత, ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి, డిఈఓ వెంకటేశ్వరాచారి, మార్కెటింగ్ అధికారి అలీం, పౌర సరఫరాల డియం త్రినాద్, డిఎస్ఓ రుక్మిణి, పిఆర్ ఈఈ శ్రీనివాసరావు, క్రీడల అధికారి పరందామరెడ్డి, వ్యవసాయ అధికారి అభిమన్యుడు పాల్గొన్నారు.

# సప్లిమెంటరీ ఈవియం ర్యాన్డమైజేషన్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్) - సప్లిమెంటరీ ఈవియం ర్యాన్డమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాకు మొదటి విడత కేటాయించిన ఈవిఎంలకు అదనంగా 160 బ్యాలెట్ యూనిట్లు ఎన్నికల సంఘం కేటాయించినట్లు చెప్పారు. బ్యాలెట్ యూనిట్లును గోదాంలో భద్ర పరిచినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సిసి కెమెరాలు పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ శిరీష, తహసీల్దార్ పుల్లయ్య, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు దారా ప్రసాద్, బిఆర్ఎస్ నుండి ఎండీ.రజాక్, ఇండియాన్ నేషనల్ కాంగ్రెస్ నుండి సంతోష్‌కుమార్, ఎలక్షన్ సెల్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ సమగ్ర అభివృద్ధి బిఆర్ఎస్ తోనే సాధ్యం









**- ఎమ్మెల్యే హరిప్రియ నర్సింగ్ నాయక్.**
**-బిఆర్ఎస్ ప్రచారంలో నిరాజనాలు పలుకుతున్న గ్రామీణులు.**
**-మంగళ హారతులతో ఘన స్వాగతం పలుకుతున్న మహిళలు.**

ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్) – ప్రచారానికి బయలుదేరిన ఎమ్మెల్యే హరి ప్రియ కు అడుగు అడుగున గ్రామీణ ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. మహిళలు మంగళహారతులతో హరిప్రియ కు ఘన స్వాగతం పలుకుతున్నారు. సోమవారం ఇల్లందు మండలంలోని సుదిమల్ల, పూబెల్లి, మొండితోగు, విజయలక్ష్మి, తిలక్ నగర్, చల్ల సముద్రం, రేపల్లె వాడ గ్రామపంచాయతీలలో ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియ నాయక్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, మహిళలు, ప్రజలు, హరిప్రియ నాయక్ కు డప్పు చప్పుళ్లు, కోలాటాలు, బతుకమ్మల ఆటపాటలతో ఘన స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో గ్రామీణ పల్లెల రూపురేఖలు మారిపోయాయని, అనేక రకాలుగా ఇల్లందు నియోజకవర్గంలో అభివృద్ధిని సంక్షేమ పథకాలను అందించిన ఘనత దేశంలో ఒక్క తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కే దక్కిందన్నారు. మూడోసారి కెసిఆర్ ప్రభుత్వాన్ని అధికారం తీసుకొచ్చి నూతనంగా కొమరారం బోడు మండలాలను ఏర్పాటు చేసుకుందామన్నారు. ఈ విషయాన్ని ఇల్లందుకు వచ్చిన రాష్ట్ర మంత్రివర్యులు కేటీఆర్ ప్రకటించారని గుర్తు చేశారు. కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాని అందని ప్రజలకు పోడు భూములపట్టాలు వచ్చే అవకాశాలు 100 శాతం ఉన్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్ కు లేదనీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే వారంటీ లేని గ్యారెంటీ కార్డును ప్రజలు నమ్మవద్దని తెలిపారు. గతంలో ఎన్నో ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ హయాంలో మంచినీరు, కరెంటు, మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేకపోయిందో ఒకసారి ప్రజలు ఆలోచించాలని అన్నారు. ఆచరణకు సాధ్యం కానీ హామీల పేరుతో ఓట్లు దండుకోవాలని చూస్తున్న కాంగ్రెస్ కు డిపాజిట్లు కూడా రాకుండా ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పాలని తెలిపారు. బాధ్యతాయుతమైన బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోతోనే ప్రజలకు భరోసా అన్నారు. మన సమస్యలు మనమైతేనే పరిష్కరించుకోగలుగుతాం, మన కారు గుర్తుకు ఓటేసి మన సారును గెలిపించుకొని మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. తనను మరోసారి ఎమ్మెల్యేగా ఆదరిస్తే ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి కేసిఆర్, కేటీఆర్ ల సహకారంతో ఇల్లందు నియోజకవర్గాన్ని గ్రామీణ అభివృద్ధి ని ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ, సర్పంచులు, ఎంపీటీసీలు కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి వనమాని అత్యధిక మెజర్టీతో గెలిపించాలి



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల 30వ తారీకు జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి వనమాని గెలిపించాలని కెసిఆర్‌కి కొత్తగూడెం సీటు కానుకగా ఇవ్వాలని వనమా మనవరాలైన డాక్టర్ వనమా అలేఖ్య కోరారు. సోమవారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో టిఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ వారి మనవరాలైన డాక్టర్ వనమా అలేఖ్య వాకర్స్‌తో ముచ్చటించి, ఎమ్మెల్యేగా వనమా, సిఎం కెసిఆర్‌లు చేసిన అభివృద్ధిని చూసి ఓటేయాలని కోరారు.

## బిజెపి నుండి బారాసలోకి డాక్టర్ భాస్కర్‌నాయక్

**– గులాబీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేటీఆర్**



ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) – భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన మర్చా అధ్యక్షునిగా పనిచేసిన డాక్టర్ భాస్కర్ నాయక్ ఆ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు చేతుల మీదుగా గులాబీ కండువా కప్పుకున్నారు. బిజెపికి రాష్ట్రంలో మనుగడ లేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా రంజన పాలనపై ఆకర్షితుడనై బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు డాక్టర్ నాయక్ ప్రకటించారు. భాస్కర్ నాయక్ గతంలో ప్రభుత్వ వైద్యునిగా పని చేస్తూ ప్రజాసేవ చేయాలన్న ఆకాంక్షతో 2000 సంవత్సరంలో ఉద్యోగానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు. అనంతరం 2004లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీ టికెట్ పై ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేసి ద్వితీయ స్థానంలో నిలిచారు. నియోజకవర్గంలోని 5 మండలాల్లో పట్టున్న భాస్కర్ నాయక్ రాజకీయ పరిణామాల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఆ పార్టీలో కూడా కేంద్ర ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. రాష్ట్రంలో బిజెపికి ఇక మనుగడ ఉండదని భావించి బారాస పార్టీలో చేరారు.

## బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**– పొంగులేటి ఆధ్వర్యంలో సొంత గూటికి చేరిన గిడ్ల పరంజ్యోతి**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం మాజి జెడ్‌పిటిసి, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిడ్ల పరంజ్యోతిరావు బిఆర్ఎస్‌నీ వీడి ఆళ్ల మురళి ఆధ్వర్యంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేరారు. నాలుగున్నర దశబ్దాలకు పైగా రాజకీయ అనుభవం కలిగిన గిడ్ల 1980లో విద్యార్థి సంఘాల నాయకుడిగా రాజకీయ అరంగ్రేటం చేశారు. 1989–94లో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సభ్యులుగా, 1995 లో ఎంపిటిసిగా ప్రజాసేవ చేశారు. 2014 భద్రాద్రి కొత్తగూడెం తొలి జెడ్‌పిటిసిగా, 2019 నుండి దిశా కమిటీ సభ్యులుగా కొనసాగుతూ నాలుగు దశాబ్దాలుగా వనమా వెంట ఉంటూ దళిత సామాజికవర్గం నుండి వనమాకి మద్దతుగా ఉన్నారు. దళిత సామాజికవర్గం పరంగా మంచి పట్టు ఉన్న నేత దూరం కావడం వనమాకి గట్టి ఎదురు దెబ్బగా చెప్పొచ్చు. పొంగులేటి గిడ్ల పరంజ్యోతికి పార్టీ కండువాను కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోదాస్ కనకరాజు, చీకటి కార్తీక్, కుంచం వెంకటేష్, దుర్గాప్రసాద్, పాల్గొన్నారు.



## న్యూ డెమోక్రసీ నుండి బిఆర్ఎస్‌లో చేరికలు



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు మండలం లో ప్రచారం చేస్తున్నక్రమంలో ఎమ్మెల్యే హరిప్రియ సమక్షంలో సోమవారం తిలక్ నగర్ గ్రామపంచాయతీ చెందిన న్యూ డెమోక్రసీ వార్డు ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఇల్లందు మండలం తిలక్ నగర్ గ్రామపంచాయతీలో న్యూ డెమోక్రసీ పార్టీ నుండి 7వ వార్డు సభ్యులు జై శ్రీను, సునీల్, జిమ్మిడి నవీన్, కొప్పుల శ్రీనివాసరావు, రాజు బిఆర్ఎస్ పార్టీలో ఇల్లందు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ హరిప్రియ సమక్షంలో ఎమ్మెల్యే హరిప్రియ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. టిఆర్ఎస్ పార్టీలో చేరిన సభ్యులకు పార్టీ అండగా ఉంటుందన్నారు.

పాలకవర్గ పార్టీలను ఓడించండి
–ప్రజల సమస్యల పరిష్కారం కొరకు పోరాడే న్యూ డెమోక్రసీ అభ్యర్థిని గెలిపించండి

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)రానున్న అసెంబ్లీఎన్నికల్లో రోజుకో జెండా పూటకో పార్టీ మార్చి అభివృద్ధి పేరుతో ప్రజల ముందుకు వస్తున్న పాలకవర్గ పార్టీలను ఓడించాలని, ప్రజల కోసం అనునిత్యం ఉద్యమాలు చేసే పినపాక నియోజకవర్గం కు పోటి చేస్తున్న ఈసం కృష్ణ కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గుండాల ఎంపీపీ ముక్తిసత్యం, పరిసిక రవి కోరారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలన, 50 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు వరగబెట్టిందేమీ లేదని, ప్రజలు పోరాడితే తప్ప ప్రజా సమస్యలు పరిష్కారం కావని, పాలకవర్గ పార్టీల మోసపూరిత అబద్ధపు ప్రసారాలు నమ్మవద్దని, ప్రజల కోసం పనిచేసే న్యూ డెమోక్రసీ పార్టీ అభ్యర్థి ఈసం కృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం అభ్యర్థి ఇసంకృష్ణ, నాయకులు అరేం నరేష్, వజ్జ ఎర్రయ్య, పూణేం నరసయ్య, కల్తి నరసింహారావు, కల్తీ రామ్మూర్తి, తాటి రమేష్, ఇసం రమేష్, ఇసం మల్లయ్య, గొగ్గల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు పట్టణంలో ఉధృతంగా కాంగ్రెస్ ప్రచారం



ఇల్లందుటౌన్,సూర్య(మేజర్‌న్యూస్) – ఇల్లందు పట్టణంలోని మెయిన్ రోడ్ ప్రధాన రహదారులలో సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ ఎదలపల్లి అనసూర్య, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, చిన్న, కౌన్సిలర్ అంకపాక నవీన్ కుమార్ ఆధ్వర్యంలో పటంలోని మెయిన్ రోడ్ ఆమ్ బజార్ లలో కోరం కనకయ్య హస్తం గుర్తుకు ఓటేయాలని ఉధృతంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుక వస్తే వ్యాపారస్తుల సమస్యలను పరిష్కరిస్తారని బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని పట్టణ అభివృద్ధిని మరింత చేస్తారని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రాహుల్ గాంధీ ప్రియాంక సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ కార్డులను అమలు చేస్తారని వారు సందర్భంగా తెలిపారు. ఎక్కడికి వెళ్ళినా హస్తం గుర్తుకే ఓటేస్తామని కనకయ్య కచ్చితంగా గెలుస్తాడని ప్రజలు పేర్కొంటున్నారని వారు సంతోషాన్ని విడబుచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తీరుతుంది అని టిఆర్ఎస్ ప్రభుత్వం తోక ముడవాల్సిందేనని ఈ సందర్భంగా తెలిపారు. టిఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని వారు అన్నారు.

# వనమాకు పట్టం కట్టండి

- పల్లెలు మెరవాలి... ప్రగతి ఆగొద్దు
- అభివృద్ధికి ఓటెయ్యండి
- తెలంగాణ గొంతుక కేసీఆర్
- బి ఆర్ ఎస్ తోనే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం
- ఎన్నికల ప్రచారంలో వనమా వెంకటేశ్వరరావు











**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్)** – అభివృద్ధి ప్రదాతను పేద ప్రజల ఆపద్బాంధవుడను పిలిస్తే పలికే నాయకుడను ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న తనకు ఓటేసి పట్టం కట్టాలని కొత్తగూడెం నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పాల్వంచ మండల పరిధిలోని యానం బైలు, కిన్నెరసాని,పూసల తండా, కోడిపుంజుల వాగు, పుల్లాయి గూడెం, పునుకుల, బంజారా కాలనీ,కరకవాగు, సీతారాంపట్నం, ఎస్సీ కాలనీ, ప్రియదర్శిని కాలనీలలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారాన్ని నిర్వహించేందుకు వెళ్లిన వనమా వెంకటేశ్వరరావుకు ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలు నృత్యాల మధ్య తోడుకొని వెళ్ళగా వివిధ ప్రాంతాలలో జరిగిన సభల్లో వనమా మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి అగొద్దోంటే బి ఆర్ ఎస్ గెలవాలన్నారు. ప్రగతిని గెలిపియాలని తద్వారా పల్లెలు మెరుస్తాయన్నారు. అభివృద్ధిని చూసి ఓటేయాలని పిలుపునిచ్చారు. మోసపూరితపు హాయ్ మాటలతో డబ్బు సంచులతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్న పార్టీలను నమ్మొద్దని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధి అని తెలంగాణ గొంతుక అయిన కెసిఆర్ తిరిగి మూడోసారి ముఖ్యమంత్రి కావాలని అందుకు తనను ఈ నియోజకవర్గం నుంచి గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. బిఆర్ఎస్ తోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణను ఉంచేందుకు ముఖ్యమంత్రి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 3000 రూపాయల పెన్షన్ను అందించనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా గ్యాస్ సైతం 400కే ఇవ్వడం జరుగుతుందన్నారు. 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశానని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**– వనమా గెలుపుకై వనమా అలేఖ్య మనీషా విస్తృత ప్రచారం**

నటరాజ్‌సెంటర్‌లో మేషన్ వర్క్ కార్మికులతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ, కారు గుర్తుకు ఓటెయ్యాలని వారి మనవరాళ్లు డాక్టర్ వనమా అలేఖ్య మనీషా విస్తృత ప్రచారం నిర్వహించారు.

# జలగం కు పెరుగుతున్న జన బలగం

- అడుగడుగున జలగం ప్రచారంలో స్వచ్ఛందంగా పాల్గొంటున్న గ్రామస్తులు
- గ్రామాలలో పట్టణంలో జలగం అనుచరులు కార్యకర్తలు విస్తృత ప్రచారాలు



చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి జలగం ప్రచారం కొత్తదనంతో సాగిపోతోంది. ప్రతి గ్రామంలో మహిళలు మంగళ హారతులతో స్వాగతాలు పలుకుతున్నారు. ఆయన వ్యక్తిగతంగా ఇంటింటికి తిరిగి రాజకీయాల్లో నూతన వరవడికి నాంది పలికారు. జలగం ప్రచారం ఆసక్తికరంగా ఉంది. రణగొణ ధ్వనులు, మైకుల హెూరు, బాజా బజంత్రిలు ఏమి లేకుండా ఆయన నిర్వహిస్తోన్న ప్రచారం ఆయా ప్రాంతాల్లో ఓటర్లను ఆకట్టుకుంటోంది. కనీసం హ్యాండ్ మైక్







కూడా వాడటం లేదు. ఆయన స్వయంగా ఓటర్లను సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. ఓపికగా వాళ్లు చెప్పింది వింటున్నారు. సమస్య విని సమాధానం చెబుతున్నారు. జలగం చేసిన అభివృద్ధి ఎజెండాగా చెప్పుకుంటూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. జలగం వెంకట్రావు ఓడిపోయిన దగ్గర నుంచి మీ గ్రామాన కొత్తదనం ఏం వచ్చింది ఏమైనా అభివృద్ధి జరిగిందా అని ప్రజలను ప్రశ్నించగా మీరు లేని లోటు మాకు బాగా తెలిసి వచ్చిందని, ఈ సారి స్వచ్ఛందంగా అందరం కలిసి తీర్మానాలు చేసుకొన్ని ఓట్లు వేస్తామని చుంచుపల్లి మండలంలోని పలు గ్రామాల ప్రజలు చెప్తున్నారు. మున్సిపాలిటీ ఏరియాలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన జలగం వెంకట్రావుకు స్థానిక మహిళలు పలు సమస్యలు జలగం వెంకట్రావు దృష్టికి తీసుకువచ్చారు. మంచినీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురు పడుతున్నామని మీరు ఉన్న హయాంలో ప్రశాంతంగా ఎలాంటి సమస్య లేదని మిషన్ భగీరథ అన్నారు. కానీ ఎక్కడ అది అమలు కావడం లేదని మళ్లీ మీరు గెలిచాక తప్పకుండా మంచినీటి సమస్యను తీర్చాలని మునిసిపాలిటీలోని గ్రామస్తులు కోరారు.

# వెంకట్రావుకు బిగ్ షాక్.....!?

- కాంగ్రెస్ వైపు చూస్తున్న బిఆర్ఎస్ ముఖ్య నాయకులు
- అసంతృప్తిని వ్యక్తం చేస్తున్న కీలక నేతలు
- పొదెం వీరయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరనున్నారా....



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్‌న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకటరావుకు ఆ పార్టీ ముఖ్య నేతలు పార్టీ మారే యోచనలో ఉన్నారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. దీంతో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్యనాయకులు, కీలకనేతలు పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరుతున్నారన్న సమాచారం ఆ నియోజకవర్గంలో విస్తృత ప్రచారం జరుగుతుంది. దీంతో బిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకటరావుకు ఆ పార్టీ నేతలే ఒకటి రెండు రోజుల్లో బిగ్ షాక్ ఇవ్వనున్నారని ఆ పార్టీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. భద్రాచలం నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకునేందుకు పటిష్ట ప్రణాళికను రూపొందించడమే కాకుండా ముఖ్యమంత్రి కెసిఆర్, రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ప్రచార కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రి పర్యటించినప్పటికి పార్టీ అభ్యర్థిలో గెలుపోటములపై ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఎలా ఉంటుందో ఏమోనంటూ పెదవి విరుస్తున్నారు. భద్రాచలం నియోజకవర్గం నుండి వెంకటరావును గెలిపించేందుకు రాష్ట్ర పార్టీ నాయకులు, పటిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతూనే ఈ నియోజకవర్గాన్ని ప్రతిష్టత్మకంగా తీసుకొని అభ్యర్థి గెలుపు కోసం ఖమ్మం పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు వంటి దిగ్గజాన్ని ఇంచార్జీగా నియమించారు. అయినప్పటికి వెంకటరావు పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేయకుండా ఒకవైపు వారందరిని సమన్వయ పరచడంలో కూడా నిర్లక్ష్యం వహిస్తున్నారని పార్టీ శ్రేణుల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి.

**– అసలు భద్రాచలం నియోజకవర్గంలో ఏం జరుగుతోంది....**

బిఆర్ఎస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కెసిఆర్, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో అత్యధిక అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకోవాలని ప్రణాళికలు రూపొందించారు. భద్రాచలం నియోజకవర్గానికి వచ్చేసరికి పార్టీ అభ్యర్థిగా ఎంపిక చేసిన తెల్లం వెంకటరావు వ్యవహరిస్తున్న తీరుపై ఎప్పటికప్పుడు రాష్ట్ర నాయకులు ఆరా తీసుకున్నారు. భద్రాచలంలో అసలేం జరుగుతుందోనన్న విషయంపై ఎప్పటికప్పుడు అధినాయకత్వం సమాచారాన్ని సేకరిస్తుంది. తొలి నుండి బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ వెంకటరావు, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి అనుచరుడిగా కొనసాగారు. ఈ క్రమంలోనే మాజీ ఎంపి పొంగులేటి బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆయనతో పాటు వెంకటరావు కూడా కాంగ్రెస్‌లో చేరిన విషయం పాఠకులకు విధితమే. కాగా వెంకటరావుకు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో ఉన్న అవినావభావ సంబంధాల కారణంగా ఆయన ఇంకా పొంగులేటి సహచేరత్వాన్ని మరచిపోలేక పోతున్నారా.... అన్న ప్రశ్నలు కూడా పార్టీ శ్రేణుల్లో తలెత్తుతున్నాయి. పొంగులేటితో కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంకట్రావును తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేర్చుకోవడమే కాకుండా భద్రాచలం నియోజకవర్గం ఆయనను ఎన్నికల బరిలోకి దించడం జరిగింది. అయితే వెంకట్రావు అనుసరిస్తున్న వ్యవహార శైలిని జీర్ణించుకోలేని పార్టీ ముఖ్యనేతలు నాయకులు పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారా... అన్న ప్రచారం కూడా నియోజకవర్గంలో కోడై కూస్తుంది. మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే పొదెం వీరయ్య సమక్షంలో పార్టీలో చేరే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని పార్టీ శ్రేణులు గుసగుసలాడుతున్నారు. ముఖ్యనాయకులు వ్యక్తం చేస్తున్న అనుమానాల్లో నిజమెంతుందో... లేదో... వేచి చూడాల్సిందే....

**CHANGE OF NAME**

I, RAMY A.P, Residing at 16/55, 1st Cross, Munireddy Block, Near Surya Sweets, Madivala, Bommanahaill, Bangaluru-560068. **I have changed my name to KHADIJAH SEIKH,** Vide affidavit dated 15/10/2021, before notary S.Jayanthi, Bangalore. Hence 1forth, I shall be called **KHADIJAH SEIKH** only.

# పరీక్ష పేపర్ల లీకేజీల ప్రభుత్వాన్ని ఓడించాలి

**– కెసిఆర్‌కి బినామీ భట్టిని ఓడించాలి**

**-ఉదయించే ఉద్యమాల సూర్యు డు భాస్కర్ ని గెలిపించాలి-సిఐటియు ఆల్ ఇండియా కోశాధికారి సాయిబాబా పిలుపు**




**ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :-**

తెలంగాణ రాష్ట్రం లో నిరుద్యోగులు కోచింగ్ సెంటర్లకు వెళ్లి కష్టపడి చదువుకొని ఉద్యోగాలు సంపాదించాలనే ఆశతో పరీక్షలు రాస్తే పరీక్ష పేపర్లను లీకేజీ చేసిన ప్రభుత్వాన్ని ఓడించాలని శాసనసభ లో ప్రతిపక్ష నాయకుడిగా ప్రజలు అవకాశం ఇస్తే తాను పోషించవలసిన పాత్రను పోషించకుండా కెసిఆర్ కి బినామీగా వ్యవహరిస్తున్న భట్టి విక్రమార్కుని ఎన్నికలలో ఓడించాలని సిఐటియు ఆల్ ఇండియా కోశాధికారి సాయిబాబా ఓటర్లకు పిలుపు నిచ్చారు. మండల కేంద్ర మైన ఎర్రుపాలెం రామిశెట్టి పుల్లయ్య భవనం నందు సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో సాయిబాబా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరిగే 119 శాసనసభ ఎన్నికలలో కార్మిక రైతాంగ ప్రజా సమస్యల పరిష్కారం ప్రాతి పదిక పైన ప్రజలు తీర్పు నివ్వాలని ప్రజలను కోరారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మూడోసారి జరిగే ఎన్నికలలో చిత్తుగా ఓడించి తిరస్కరించాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడి దారులకు స్నేహంగా ఉంటూ ప్రజలకు కార్మిక వర్గాలకు ద్రోహం చేస్తున్నారని కోటి 20 లక్షల మంది కార్మికులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. పెరుగుతున్న ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా ప్రతి ఐదు సంవత్సరాలకు కనీస వేతన చట్టాన్ని సవరించి కార్మికులకు వేతనం పెంచాల్సింది పోయి పరిశ్రమల యాజమాన్యానికి దాసోహం చేస్తున్నారని విమర్శించారు. ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న జీవో ప్రకారం వేతనాలు అమలుపరుస్తున్నారని, ప్రభుత్వం గుర్తించిన 73 పరిశ్రమల కార్మికుల వేతనాలు సవరించాలని డిమాండ్ చేశారు. పలు సంఘాలు నెలల తరబడి సమ్మె చేస్తుంటే వారితో చర్చలు జరపవద్దని కెసిఆర్ హుకుం జారీ చేశారని, యూనియన్ నాయకులు రాకుండా ప్రగతి భవనం తలుపులు మూసివేశారని అన్నారు. సమ్మె బాట పట్టిన కార్మికులను ఉద్యోగాల నుండి తొలగించారని పలు సంఘాల యూనియన్లకు వ్యతిరేకంగా నిరంకుశ నియంత పరిపాలనను అంతమొంది ంచాలని అన్నారు. కాంటాక్ట్ ఉద్యోగుల వ్యవస్థను రద్దు పరుస్తానని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని చెప్పిన కేసీఆర్ కొత్త ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులకు ద్రోహం చేశారని విమర్శించారు. 1200 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ ఎన్నికల సమయంలో 500 కు ఇస్తానని చెబుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోడీ పెద్ద దొంగ అని కెసిఆర్ చిన్న దొంగ అని దొందు దొందే అన్నారు. రేషన్ కార్డులు ఇవ్వడం చేతకాని వాడు సన్న బియ్యం ఇస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. కేజీ టు పీజు వరకు ఉచిత విద్య అని చెప్పారని అది అమలు పరచలేదని అన్నారు. జీఎస్టీ పేరుతో కోట్ల రూపాయలు కేంద్ర ఖజానానికి వెళ్తున్నాయని రాష్ట్రం కేంద్రానికి డబ్బులు పంపిస్తున్నా కేంద్రం డబ్బులు ఇవ్వటం లేదని అంటున్న ఆర్థిక మంత్రి కేంద్రం దగ్గర అడుక్కునే బిక్షగాడుగా మారాడని విమర్శించారు. ఆనాడు శాసన సభలో జిఎస్టి వద్దని సున్నం రాజయ్య శాసనసభ లో చెప్పారని అయినా వినకుండా మోడీకి కెసిఆర్ వత్తాసు పలికారని అన్నారు. ప్రజలకు పలు పథకాలు ఆశలు చూపి అమలుపరచ కుండా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. అందుకే కేసిఆర్ ని కచ్చితంగా ఓడించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు వారంటీలు అని ప్రజల ముందుకు వస్తుందని అధికారం లోకి రాకముందే ముఖ్యమంత్రి పీఠం కోసం కొట్లాడుకుంటున్నారని విమర్శించారు.మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన భట్టి నియోజవర్గ ప్రజలకు అందుబాటులో ఉండకుండా హైదరాబాదుకి పరిమితమవుతున్నారని. ప్రజలకు అందుబాటులో లేని భట్టిని ఓడించాలని అన్నారు. మధిర నియోజక వర్గ శాసన సభకు సిపిఎం పార్టీ అభ్యర్థిగా సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై పోటీ చేస్తున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉదయించే ఉద్యమాల సూర్యుడు భాస్కర్ ని గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఓడించి ప్రజా సమస్యల పైన వెలు గెత్తి పోరాడే పాలడుగు ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు రాజారావు, రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు, జిల్లా రైతు సంఘం నాయకులు దివ్వెల వీరయ్య, మండల సిఐటియు ఆర్గనైజర్ స గుర్తి సంజీవరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గామాసు జోగయ్య, వృత్తి సంఘం నాయకులు నాగులవంచ వెంకటరామయ్య, కోటి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాసం సందర్భంగా ఖమ్మం గుంటు మల్లేశ్వర స్వామి దేవస్థానంలో

**-ఎంపీ నామ నాగేశ్వరరావు దంపతులు ప్రత్యేక పూజలు**

**-ఆలయ మర్యాదలతో నామ దంపతులకు స్వాగతం**



**ఖమ్మం-సూర్య మేజర్ న్యూస్ :-**

కార్తీక సోమవారం సందర్భంగా ఖమ్మం గుంటు మల్లేశ్వర స్వామి దేవస్థానం లో బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు - చిన్నమ్మ దంపతులు , వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానం సిబ్బంది, అర్చకులు ఆలయ మర్యాదలతో వారికి ఘన స్వాగతం పలికి, స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేసి, గౌరవించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# డబ్బు, అవకాశవాద, ఫిరాయింపురాజకీయాలను ఓడించండి

**-సిపిఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రంను గెలిపించండి.**

**-అసెంబ్లీలో మాట్లాడుతాం...బయట పోరాడుతాం**

**-సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు.**

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**

డబ్బు రాజకీయాలు, అవకాశవాద రాజకీయాలు, ఫిరాయింపు రాజకీయాలను ఓడించాలని, ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని, సిపిఐ(ఎం)కు ఓటు వేస్తే ప్రజాస్వామ్యం గెలుస్తుందని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. సోమవారం వైరా పట్టణంలో సిపిఐ(ఎం) వైరా అసెంబ్లీ అభ్యర్థి ముఖ్య వీరభద్రం ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా సమస్యల గురించి మాట్లాడే వారు ఎవరూ, పరిష్కరించాలని ప్రభుత్వాలను నిలదీసే వారు ఎవరూ, అబివృద్ధి కోసం ప్రభుత్వాలను ప్రశ్నించే వారు ఎవరూ అని ఆలోచించి ఓటు వేయాలి కోరారు. గండగలపాడు గ్రామానికి చెందిన బోడేపూడి వెంకటేశ్వరరావు మధిర నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి సిపిఐ(ఎం) శాసనసభ పక్ష నేతగా రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం, వ్యవసాయ కార్మికులు, చిన్న వ్యాపారాలు, ప్రజలందరి సమస్యల పైన గొంతెత్తి మాట్లాడి పరిష్కారం కోసం ప్రభుత్వాలను ఒప్పించే వాడిని, ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించిన చరిత్ర ప్రజలందరికీ తెలుసని అన్నారు. వైరా నియోజకవర్గంలో మూడుసార్లు జరిగిన ఎన్నికల్లో సిపిఐ(ఎం) అభ్యర్థి తప్పా, గెలిచిన వాళ్ళు, ఓడిన వాళ్ళు అందరూ పార్టీలు పిరాయించారని,2009, 2014, 2018 ఎన్నికల్లో గెలిచిన చంద్రావతి, మదన్ లాల్, రాముల నాయక్ ముగ్గురు ఎమ్మెల్యేలు ఒకే కారు ఎక్కి తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు గెలిచే వాళ్ళు ఎవరైనా సరే మళ్ళీ కారెక్కే ప్రమాదం ఉందని తెలిపారు.వైరా ప్రజలు ప్రజలందరి ఇచ్చిన తీర్పుకు భిన్నంగా ప్రజల అభిప్రాయాలను, ఆలోచనలను, ఆకాంక్షలను మోసం చేసి పార్టీలు ఫిరాయించిన వాళ్లు మళ్లీ పోటీ చేస్తున్నారని పార్టీలు పిరాయించిన వాళ్ళకు ఓటేద్దామా ? గెలిచిన, ఓడిన సిపిఐ(ఎం) పార్టీలోనే ఉన్న అభ్యర్థికి ఓటేద్దామా అని చైతన్యవంతమైన వైరా ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే మళ్ళీ ఐదు సంవత్సరాలు అదే పార్టీలో ఉంటారని గ్యారంటీ లేదని, గ్యారెంటీ లేని వాళ్లను గెలిపిస్తే 6 గ్యారంటీలు అమలు చేస్తారా అని ప్రశ్నించారు. ప్రజా సమస్యల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నించే ధైర్యం, దమ్ము సిపిఐ(ఎం) పార్టీకి మాత్రమే ఉందని తెలిపారు. వైరా రిజర్వాయర్ కింద పంటలు పండక పోతే వ్యాపారాలు దెబ్బతింటాయని, సాగర్ జలాలతో వైరా రిజర్వాయర్ నింపాలని, సాగునీటి కోసం, మద్దతు ధరల కోసం, పంటలు మునిగిపోయినా, ఎండిపోయినా పంటలు కొనుగోలు చేయకపోయినా పోరాడుతున్న సిపిఐ(ఎం) గెలిపిస్తే గోదావరి, కృష్ణా జలాలు వైరా రిజర్వాయర్ కు తీసుకువచ్చి పంటలు ఎండిపోకుండా రెండు పంటలు పండే విధంగా చూసే బాధ్యత సిపిఎం పార్టీ తీసుకుంటుందని అన్నారు. జిల్లా అభివృద్ధి కోసం పోరాడి సాగునీటి ప్రాజెక్టులు సాధించిన కమ్యూనిస్టులకు ఓట్లు వేస్తే బయట పోరాడుతామని, అసెంబ్లీలో మాట్లాడుతామని హామీ ఇచ్చారు. అసెంబ్లీలో మాట్లాడలేని వారికి, రోడ్లమీద పోరాటం చేయలేని వారికి ఓట్లు వేస్తే సమస్యలు పరిష్కారం కావని అన్నారు. చైతన్యవంతమైన వైరా ప్రజలు, వ్యాపారస్తులు ఆలోచించాలని, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పైన ఓట్లు వేయాలని, భూక్యా వీరభద్రం ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. భూక్యా వీరభద్రం 42 సంవత్సరాల వయస్సులో 22 సంవత్సరాలు ప్రజా సమస్యల పైన పోరాడిన అనుభవం ఉందని, గిరిజనులు, రైతులు, కార్మికులు, కూలీలు, పేద ప్రజల సమస్యల మీద పోరాడుతున్న పోరాట యోధుడు భూక్యా వీరభద్రం అని కొనియాడారు. భూక్యా వీరభద్రంను గెలిపిస్తే పార్టీ ఫిరాయించడని, ఎమ్మెల్యే గిరిని అమ్ముకోడని, ప్రలోభాలకు లొంగడని, పైరవీలు చేయడని హామీ ఇచ్చారు. పోడు పోరాటంలో ఆరు నెలలు





చర్లపల్లి జైలులో నిర్బంధించినా భయపడకుండా తిరిగి వచ్చి మళ్ళీ ఎర్రజెండా పట్టుకున్నాడని, లాఠీ దెబ్బలకు భయపడడని, ప్రజలకోసం జైలుకు వెళ్ళడానికైనా, ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధపడతాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు పారుపల్లి ఝాన్సీ, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు, బోడపట్ల రవీందర్, మల్లెంపాటి రామారావు, మచ్చా మణి, బొంతు సమత, గుడిమెట్ల రజిత, భూక్యా విజయ, హరి వెంకటేశ్వరరావు కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి నరసయ్య, గుడిమెట్ల మోహన్ రావు, గుమ్మా నరసింహారావు, పారుపల్లి కృష్ణారావు గురుగుంట్ల శ్రీనివాసరావు, మల్లెంపాటి ప్రసాదరావు, షేక్ జమాల్ సాహెబ్, మాడపాటి మల్లికార్జునరావు, బాణాల శ్రీనివాసరావు, ఓర్సు సీతారాములు, ఎనమద్ది రామకృష్ణ, వడ్లమూడి మధు, రుద్రాక్షుల నరసింహచారి, దేవబత్తి నరసింహారావు, నూకల వెంకటేశ్వరరావు, చిత్తారు మురళి, షేక్ నాగుల్ పాషా, పాపగంటి రాంబాబు, దేవుళ్ళ కృష్ణ, చావా కళావతి, బందెల అమృతమ్మ, దేవబత్తిని లక్ష్మీతులసి, దేవబత్తిని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మధిర అభివృద్ధి పట్టని కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించండి

-సిఐటియు జాతీయ కోశాధికారి మందడపు సాయిబాబు

-మధిర అభివృద్ధికి, కార్మిక హక్కుల కోసం పోరాడుతా:

-సిపిఎం మధిర నియోజకవర్గ అభ్యర్థి పాలడుగు భాస్కర్

బోనకల్, సూర్య మేజర్ న్యూస్):

రక్తంతో ఏర్పడిన ఎర్రజెండా ముద్దుబిడ్డ సిపిఎం మధిర నియోజకవర్గ అభ్యర్థి పాలడుగు భాస్కర్ ను గెలిపించడం ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని, నియోజకవర్గ అభివృద్ధి తిరిగి ప్రారంభం అవుతుందని సిఐటియు జాతీయ కోశాధికారి మందడపు సాయిబాబు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు ఓటర్లను కోరారు. మండల పరిధిలోని జానకిపురం, చిన్న బీరవల్లి, సీతానగరం, రాపల్లి, బ్రాహ్మణపల్లి, రామాపురం, గార్లపాడు గ్రామాలలో సిపిఎం అభ్యర్థి పాలడుగు భాస్కర్ విజయం కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల ప్రచార సభలలో మందడపు సాయిబాబా మాట్లాడుతూ బిఆర్ఎస్ గులాబీ జెండా లాగా సిపిఎం జెండాను తయారు చేయలేదని, కార్మికుల రక్తంతో పుట్టిన ఎర్ర జెండా అన్నారు. ఆ ఎర్ర జెండా ముద్దుబిడ్డ పాలడుగు భాస్కర్ మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క బిఆర్ఎస్ అభ్యర్థిగా లింగాల కమల్ రాజు పోటీ చేస్తున్నారన్నారు. వీరిద్దరూ ఇప్పటికే ఒకరు ఎమ్మెల్యేగా మరొకరు జిల్లా పరిషత్తు చైర్మన్ గా పదవిలో ఉన్నారన్నారు. పదవిలో ఉన్నవారు ఏనాడు అభివృద్ధి గురించి పట్టించుకోలేదని, కాని ఇప్పుడు తమను గెలిపిస్తే మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని ప్రజలను మోసం చేస్తూ మాయమాటలు చెబుతున్నారని, ఆ మాయమాటలను తిప్పి కొట్టాలని ఓటర్లను కోరారు. బోడేపూడి వెంకటేశ్వరరావు వారసుడిగా పాలడుగు భాస్కర్ పోటీ చేస్తున్నారని పాలడుగు భాస్కర్ విజయంతోటే మధిర నియోజకవర్గ అభివృద్ధి తిరిగి ప్రారంభం అవుతుందన్నారు. మల్లు భట్టి విక్రమార్క మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి మధిరకు చేసింది ఏమిటో, జిల్లా పరిషత్తు చైర్మన్ కమల్ రాజు చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తాము చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పకుండా తాము అభివృద్ధి చేస్తామని చెప్పటం మరల ప్రజలను మోసం చేయటమేనన్నారు. మీ ఓట్లతో గెలిచి మిమ్మలను మోసం చేస్తున్న భట్టి విక్రమార్క, లింగాల కమల్ రాజులను ఈ ఎన్నికలలో ఓడించాలని పిలుపునిచ్చారు.

**బోడేపూడి వారసునిగా, కార్మిక నాయకుడిగా మీ ముందుకు వస్తున్న: సిపిఎం మధిర నియోజకవర్గ అభ్యర్థి పాలడుగు భాస్కర్**

అమరజీవి మధిర మాజీ ఎమ్మెల్యే బోడెపుడి వెంకటేశ్వరరావు వారసుడిగా ఎర్రజెండా ప్రతినిధిగా, కార్మిక సంఘం నాయకుడిగా మీ ముందుకు వస్తున్నానని, మీ సమస్యల పరిష్కారమే నా ఏజెండాగా నిరంతరం పనిచేస్తానని సిపిఎం మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ అన్నారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తాను కార్మికుల హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించామన్నారు. ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ కార్మికులు, అంగనవాడి కార్యకర్తలు, జూనియర్ గ్రామపంచాయతీ కార్యదర్శులు, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, అనేక రంగాల కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న తనను గెలిపించాలని ఆయన కోరారు. మల్లు భట్టి విక్రమార్క, లింగాల కమల్ రాజు మధిర నియోజకవర్గానికి ప్రజాప్రతినిధులుగా ఉండి ఏం చేశారో మీ అందరికీ తెలుసునని మరల వారిని గెలిపించి మధిర అభివృద్ధికి ఆటంకంగా మారకుండా, తనను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 పని దినాలకు పెంచాలని, కౌలతలతో సంబంధం లేకుండా రోజు కూలి రూ.600 లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మల్లు భట్టి విక్రమార్క కమల్ రాజు ప్రజా ప్రతినిధులుగా ఇప్పటికే ఉన్నారని కానీ వారు ఏనాడు పంటలకు గిట్టుబాటు ధర కోసం, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, రైతుల సాగునీటి కోసం పోరాటం చేయలేదన్నారు. అటువంటి వారిని గెలిపించటం వలన మధిర నియోజకవర్గానికి నష్టమన్నారు. బోడేపూడి వారసుడిగా తాను పనిచేస్తానన్నారు. లింగాల కమల్ రాజు జిల్లా పరిషత్ చైర్మన్ హోదాలో ఏనాడైనా ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిశాడా అని ఆయన ప్రశ్నించారు. తాను కార్మిక సంఘం నాయకుడిగా కెసిఆర్ ని కలిసి అనేక సమస్యలపై చర్చించి పోరాటాలు చేసి విజయాలు సాధించానన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు డిసిసిబి డైరెక్టర్ పేరబత్తిని ప్రసాద్ సిపిఎం మండల కమిటీ సభ్యులు కిలారు సురేష్, గుగులోతు పంతు, మందడపు శ్రీనివాసరావు, పారుపల్లి పూర్ణచంద్రరావు, దొంతిబోయిన రమేష్, సాదినేని మల్లికార్జునరావు, గుడిపూడి వెంకటేశ్వర్లు, కొమ్మినేని నాగేశ్వరరావు, తాతా వెంకయ్య, తాత వీరయ్య, నల్లమల నాగేశ్వరరావు, కుక్కల కోటేశ్వరరావు, షేక్ నాగుల మీర, గంగుల పాపారావు, గంగసాని రాఘవరావు, ఆయా గ్రామాల సిపిఎం శాఖా కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.






# ప్రజా ఆశీర్వాదా సభను విజయవంతం చేయండి

-మూడవసారి బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయం

-ఆరు గ్యారంటీలు చెప్పె వారికే వారెంటీ లేదు

-విలేకరుల సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు





వైరాసూర్యమేజర్ న్యూస్::-

వైరా లో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను ఎంపీ నామ నాగేశ్వరరావు ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్, వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ మాజీ ఎమ్మెల్యే పార్టీ అభ్యర్థి పరిశీలించారు .ఈ సందర్భంగా ఎంపీ నామానాగేశ్వరరావు మాట్లాడుతూ నవంబర్ 21న వైరా లో అయ్యప్ప స్వామి ఆలయం సమీపంలో జరిగే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా అశీర్వద సభను విజయవంతం చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చడం ధ్యేయంగా పనిచేస్తున్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఎన్నికలలో ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి అధికారం చేపట్టడం ఖాయం అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పెట్టిన ఆశీర్వాద సభలు విజయవంతం అయ్యాయి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాయని అన్నారు .రాబోయే ఎన్నికల సందర్భంగా బీఆర్ యస్ మేనిఫెస్టో పథకాలు పేదలకు మధ్యతరగతి వారికి ఎంతో ఉపయోగం ఉంటుందని అన్నారు. రైతుబంధు పథకం 16,000 మహిళలకు సంక్షేమం కోసం 400 రూపాయలు కె గ్యాస్ పథకం .ప్రతి నెలా సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా 3000,మరెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. కేంద్రంలో పరిపాలించేది బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా ఇక్కడ సంక్షేమ పథకాలు ఇస్తామంటున్నారు వారు పరిపాలించే రాష్ట్రాలలో సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను పెట్టి ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తుంది 55 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ అప్పుడు పేదలకు సంక్షేమ పథకాలు ఎందుకు ఇవ్వటం లేదు మన రాష్ట్రాన్ని మనమే పరిపాలించుకోవాలి మన రాష్ట్రాన్ని మనమే అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు.అరు గ్యారంటిలు చెప్పె వారికే వారెంటీ లేదు అని అన్నారు,ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదించి పంపిన వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ ను బారి మెజారిటీ తో గెలిపించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ ,వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నిర్మాణానికి సహకరించండి

-విరాళాలు ఇవ్వాలని దాతలకు వినతి..దేవాలయ చైర్మన్ తుమ్మోజు రామమూర్తి....



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లినవంబర్20)సింగరేణి గ్రామంలో నిర్మిస్తున్న కాలజ్ఞాన ప్రదాత శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉందని దానిని పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టేందుకు భారీగా నిధులు అవసరం ఉన్నాయని దాతలు ముందుకొచ్చి సహకరించాలని కోరారు.సోమవారం మండల కేంద్రంలోని బ్రహ్మంగారి దేవాలయ ప్రాంగణంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం ముఖ్య నేతలతో నిధుల సేకరణ విషయమై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఇప్పటికే 70% పైగా దేవాలయ నిర్మాణపు పనులు దాతల సహకారంతో పూర్తి చేశామని మిగతా పనులు చేపట్టేందుకు దాతలు ముందుకు వచ్చి సహకరించాలని సూచించారు.ఈ దేవాలయ నిర్మాణానికి అష్ట కష్టాలు పడి ప్రస్తుతం కొంత భాగం మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పూర్తి చేయడం జరిగిందని అందుకు సహకరించిన వారందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ బాధ్యులు వేములూరి కోటాచారి,అద్దంకి వీరభద్రాచారి,పోలోజు రామాచారి,అనంతోజు లక్ష్మణాచారి,గుండోజు కృష్ణయ్యాచారి,కల్లూరి నాగాచారి,తంగేళ్లపల్లి వెంకటేశ్వర చారి,పోలోజు నరసయ్య చారి,మోడీపల్లి వాసు చారి,పోలోజు ఉపేంద్ర చారి,ప్రముఖ టీవీ మెకానిక్ ఉపేంద్రచారి,శ్రీరామోజు రామాచారి,జానకి రామయ్య, మోతుకూరి వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.